News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :112 | ఖమ్మం | మంగళవారం, జూన్ 2, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



## ధాన్యం కొనకపోతే కేంద్రంపై
# యుద్ధమే

తండాలు, గూడెల్లో ఉన్న ఆదివాసీలకు
వంద శాతం ఇల్లు ఇవ్వాలని సీఎం

- వడ్లు కొనకపోతే జూన్ 15 తర్వాత కేంద్రంపై యుద్ధమే
- కాగజ్‌నగర్ సభలో సీఎం రేవంత్‌రెడ్డి
- గూడెం ఉన్న ప్రతి ఒక్కరికి ఇల్లు ఇస్తామని హామీ
- తల తాకట్టు పెట్టైనా నిధులు ఇస్తా
- సేకరించిన ధాన్యం కొనకపోతే కేంద్రంపై యుద్ధమేనని ప్రకటన

హైదరాబాద్

రబీ సీజన్‌లో రాష్ట్ర ప్రభుత్వం సేకరించిన వడ్లు కొనకపోతే జూన్ 15 తర్వాత కేంద్రంపై యుద్ధమేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ఇవాళ కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో పర్యటించిన సీఎం.. కోరారి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాల్లో పాల్గొన్నారు. అర్హులైన అందరూ ఇందిరమ్మ ఇళ్లు కట్టుకోవాలని సూచించారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పైలాన్?ను ఆవిష్కరించారు. నెలరోజుల్లో ఇల్లు నిర్మాణం చేసుకొనేలా కొత్త టెక్నాలజీ తీసుకొస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి తెలిపారు. అనంతరం కాగజ్?నగర్? సభకు హాజరయ్యారు. ఆదిలాబాద్ జిల్లాకు గతంలో అన్యాయం జరిగిందని, తాను సీఎం అయ్యాక జిల్లాను అభివృద్ధి చేస్తామని మాట ఇచ్చామని.. అందులో భాగంగానే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు మహిళ ఆత్మగౌరవమన్న సీఎం.. గూడెల్లో ఉన్న పేదలకు 21 వేల ఇందిరమ్మ ఇళ్లను కేటాయించామని వెల్లడించారు. ఇందిరమ్మ ఇల్లు ఇంకా పూర్తిస్థాయిలో రాలేదని కొందరు చెప్పారని.. తండాలు, గూడెల్లో ఉన్న ఆదివాసీలకు వందకు వంద శాతం ఇల్లు ఇవ్వాలని ఆదేశాలిస్తున్నట్లు తెలిపారు. పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని స్పష్టం చేశారు. గూడెల్లో గుడిసెలు ఉండకూడదని, పక్కా ఇల్లు కట్టించి ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికష్టాలున్న ఇందిరమ్మ బిల్లు గంట కూడా వివరాలు 2లో..

## పారదర్శకతే లక్ష్యం..

- టీజీపీఎస్సీలో కీలక సంస్కరణలు
- టీజీపీఎస్సీలో ఇకపై అన్ని పరీక్షలు కంప్యూటర్ ఆధారితంగానే
- ఓఎంఆర్ కంటే కంప్యూటర్ విధానమే అత్యంత సురక్షితం అన్న చైర్మన్
- పరీక్షకు గంట ముందు కూడా ప్రశ్నపత్రం తయారు చేయవచ్చని వెల్లడి
- పారదర్శకత కోసం ప్రతి 2-3 నెలలకు మీడియా సమావేశం ఏర్పాటు
- అందరికీ ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వడం సాధ్యం కాదని వ్యాఖ్య



బీజేపీపై అన్నామలై
## అసంతృప్తి

- త్వరలోనే కొత్త పార్టీ- రెండు రోజుల్లో క్లారిటీ!
- తమిళనాట రాజకీయాల్లో కొత్త ప్రచారం
- బీజేపీని వీడి కొత్త పార్టీని స్థాపించనున్న అన్నామలై?
- దీనిపై ఆయన రియాక్షన్ ఏంటంటే?

## జమ్ముకశ్మీర్‌లో తగ్గిన ఉగ్రవాదం!

- మే నెలలో 'నో కిల్లింగ్స్?'
- గత 30 ఏళ్లలో మొదటిసారి ప్రశాంతత!
- జమ్ముకశ్మీర్‌లో 4,011 నుంచి 12కు పడిపోయిన వార్షిక మరణాలు
- ఉగ్రవాదం తగ్గిందా?



దేశంలో జల వనరుల నిర్వహణ కోసం
## ఇస్రోతో కేంద్రం అగ్రిమెంట్

- దేశంలో కొత్త జల పరిశోధన కార్యక్రమాలకు నాంది
- భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రోతో ఒప్పందం కుదుర్చుకున్న కేంద్ర జలశక్తి శాఖ
- అగ్రిమెంట్‌పై సంతకాలు చేసిన ఇరువర్గాలు

## మారుతున్న రియల్ ఎస్టేట్ ముఖచిత్రం...

- విశాఖ సహా ఈ 8 నగరాలపైనే అందరి దృష్టి!
- రియల్ ఎస్టేట్ పెట్టుబడులు మెట్రోల నుంచి టైర్-2 నగరాలకు మళ్లుతున్నాయి
- మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ పథకాలు ఈ నగరాల పురోగతికి కారణం
- తక్కువ ధరల్లో ఆస్తులు, అధిక రాబడికి ఆస్కారం ఉండటంతో పెరుగుతున్న ఆసక్తి
- విశాఖపట్నం సహా దేశంలోని 8 నగరాలు రియల్ ఎస్టేట్ వృద్ధికి కేంద్రాలుగా మార్పు




హైదరాబాద్‌లో పవన్‌కల్యాణ్ సభకు
## అనుమతి నిరాకరణ



- రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు, శాంతిభద్రతల దృష్ట్యా నిర్ణయం
- కేవలం సమావేశం నిర్వహించుకుంటున్నామంటున్న పార్టీ నేత మహేందర్‌రెడ్డి
- అక్కడి కేసులతో ఇక్కడ సమస్యలకు కారణమా?

గచ్చిబౌలి

తెలంగాణ రాష్ట్ర రాజధాని ఐటీ హబ్ గచ్చిబౌలిలో జనసేన పార్టీ నిర్వహించ తలపెట్టిన 'తెలంగాణ నవ నిర్మాణ సంకల్ప సభ - జనసేన సాధక్ సమ్మేళనం' పేరుతో నిర్వహించే కార్యక్రమానికి భద్రతా కారణాల దృష్ట్యా సైబరాబాద్ పోలీసులు అనుమతి నిరాకరించారు. జూన్ 2వ తేదీన గచ్చిబౌలిలోని సంధ్యా కన్వెన్షన్‌లో ఈ సమావేశాన్ని నిర్వహించేందుకు పార్టీ శ్రేణులు సన్నద్ధమవగా, చివరి నిమిషంలో పోలీసుల నుంచి ఎదురైన ఈ నిర్ణయం రాజకీయ వర్గాల్లో వివరాలు 2లో..



దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో
## రాజ్యసభ ఎన్నికలు

- షెడ్యూల్ విడుదల
- దేశవ్యాప్తంగా 27 రాజ్యసభ స్థానాలకు ఎన్నికల ప్రక్రియ ప్రారంభం
- ఆంధ్రప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో ద్వైవార్షిక ఎన్నికలు
- బీహార్, కర్ణాటకలో శాసనమండలి స్థానాలకు కూడా ఎన్నికలు
- జూన్ 18న పోలింగ్, అదే రోజు ఓట్ల లెక్కింపు
- కేంద్ర ఎన్నికల సంఘం అధికారికంగా నోటిఫికేషన్ జారీ

## మహిళలకు
# స్మార్ట్ కార్డులు

- మహాలక్ష్మి పథకంపై తెలంగాణ ప్రభుత్వం బిగ్ అప్డేట్..
- మహిళలందరికీ తప్పనున్న కష్టాలు..
- మహాలక్ష్మి పథకంపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం
- మహిళలకు స్మార్ట్ కార్డులకు అందించేందుకు రంగం సిద్ధమైంది
- ఇప్పటివరకు ఆధార్ కార్డు చూపిస్తే మహిళలకు ఫ్రీ టికెట్ జారీ
- కానీ ఇకపై స్మార్ట్ కార్డ్ చూపిస్తే కండక్టర్లు టికెట్లు జారీ చేయనున్నారు



హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వం మహాలక్ష్మి పథకం పేరుతో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తోన్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆధార్ కార్డు చూపించి ఈ పథకాన్ని ఉపయోగించుకుంటున్నారు. కానీ ఆధార్ కార్డుతో అవసరం లేకుండా ప్రత్యేక కార్డును తెలంగాణ ప్రభుత్వం జారీ చేసేందుకు సిద్ధమైంది. ఈ నెల నుంచే ఈ కార్డును మహిళలకు పంపిణీ చేయనున్నారని తెలుస్తోంది. ఇప్పటికే ఈ పథకానికి అర్హులైన మహిళల వివరాలు సేకరించారు. వారికి ఉచితంగా ఈ కార్డులను అందించనున్నారు. దీంతో ఈ కార్డు చూపించి సులువుగా ఆర్టీసీ బస్సులో ఫ్రీ జర్నీ చేయవచ్చు. చిప్‌తో కూడిన స్మార్ట్ కార్డు ఇవ్వనున్నారు. ఏటీఎం కార్డు వివరాలు 2లో..

# పారదర్శకతే లక్ష్యం..

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) నిర్వహించే అన్ని నియామక పరీక్షలను ఇకపై కంప్యూటర్ ఆధారిత విధానంలోనే (సీబీటీ) నిర్వహిస్తామని చైర్మన్ బుర్రా వెంకటేశం స్పష్టం చేశారు. ఈ విధానం ద్వారా నియామక ప్రక్రియలో మరింత భద్రత, పారదర్శకత సాధ్యమవుతుందని అన్నారు. సోమవారం హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. "ప్రస్తుత పరిస్థితుల్లో నియామక పరీక్షల నిర్వహణకు కంప్యూటర్ ఆధారిత విధానమే అత్యుత్తమ మార్గం. సంప్రదాయ ఓఎంఆర్ విధానంతో పోలిస్తే ఇది ఎంతో సురక్షితమైనది. పరీక్షకు గంట ముందు కూడా ప్రశ్నపత్రాన్ని సిద్ధం చేసే వెసులుబాటు ఉంటుంది" అని వివరించారు. కమిషన్‌లో అనేక సంస్కరణలు ప్రవేశపెడుతున్నామని, అభ్యర్థుల్లో విశ్వాసం నింపేందుకు సాంకేతికతను వాడుకుంటున్నామని తెలిపారు. అందరికీ ప్రభుత్వ ఉద్యోగాలివ్వడం సాధ్యం కాదని, అందుకే పోటీ పరీక్షల్లో కొందరికి నిరాశ తప్పదని ఆయన అన్నారు. కమిషన్‌పై వచ్చే నిరాధార విమర్శలను పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. పారదర్శకతను పెంచే ఉద్దేశంతో ఇకపై ప్రతి రెండు, మూడు నెలలకు ఒకసారి మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడిస్తామని ప్రకటించారు.

**మంగళవారం 3 ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల**

నిరుద్యోగులకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గుడ్‌న్యూస్ చెప్పింది. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీపై ప్రకటన చేసింది. నోటిఫికేషన్‌ల విడుదలతో పాటు పరీక్ష విధానంలో తీసుకురానున్న మార్పులపై టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం కీలక వివరాలను వెల్లడించారు. మంగళవారం ఒకేసారి 3 కొత్త ఉద్యోగ నోటిఫికేషన్లను విడుదల చేస్తామని చెప్పారు. కంప్యూటర్ బేస్డ్ విధానంలో పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు.

**మూడు ఉద్యోగ నోటిఫికేషన్‌లు**

రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీ ప్రక్రియ ఊపందుకోనుంది. టీజీపీఎస్సీ ద్వారా అనేక ఉద్యోగాలను భర్తీ చేస్తామన్నారు. నెలలో 2 నుంచి 3 నోటిఫికేషన్?లు విడుదల చేస్తామన్నారు. మంగళవారం ఒకేసారి 3 కొత్త ఉద్యోగ ప్రకటనలిస్తామన్నారు. ఇప్పటికే వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న సుమారు 3800 పోస్టుల భర్తీకి ఆర్థికశాఖ అనుమతి ఇచ్చిందని తెలిపారు. టీజీపీఎస్సీలో ప్రస్తుతం 28 రకాల పోస్టులకు ఒక్కో ఖాళీ ఉందని, మరో 25 రకాల పోస్టుల్లో 5 కంటే తక్కువ ఖాళీలున్నాయని వివరించారు. ఈ నెలలో 5 నుంచి 6 నోటిఫికేషన్లు విడుదలచేసే యోచనలో ఉన్నట్లు బుర్రా వెంకటేశం తెలిపారు.

**కంప్యూటర్ ఆధారిత విధానంలో**

పరీక్షల నిర్వహణలో లీకేజీలకు తావులేకుండా, పారదర్శకంగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నట్లు టీజీపీఎస్సీ ఛైర్మన్? వివరించారు. భవిష్యత్?తో పరీక్షలను ాపీ= విధానంలో కాకుండా, కంప్యూటర్ ఆధారిత విధానంలో నిర్వహించేందుకు ప్రయత్నం చేస్తామన్నారు. ఆ విధానంలో పరీక్ష ముగిసిన వెంటనే అభ్యర్థులకి మార్కులు తెలిసే అవకాశం ఉంటుందన్నారు.

**ప్రతిభా భారతి కార్యక్రమం**

యూపీఎస్సీకి చెందిన ప్రతిభాసేతు తరహాలో రాష్ట్రంలో ప్రతిభా భారతి కార్యక్రమం నిర్వహించాలని భావిస్తున్నట్లు తెలిపారు. టీజీపీఎస్సీపై అసత్యాలు ప్రచారం చేస్తున్న వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగం కోసం దరఖాస్తు చేసుకున్న వారందరికీ కొలువులివ్వడం సాధ్యం కాదని బుర్రా వెంకటేశం తెలిపారు. తమది చాలా క్లిష్టమైన ఉద్యోగమని, అందరినీ మెప్పించడం సాధ్యం కాదన్నారు

"రేపు మూడు నోటిఫికేషన్లు వస్తాయి. మరో వారంలోనే మరికొన్ని ఉద్యోగ భర్తీకి ప్రకటనలొస్తాయి. ఈనెలలోనే సుమారుగా 5 నుంచి 6 నోటిఫికేషన్?లు ఇస్తాం. తక్కువ పోస్టులున్న వాటిని ఎలా భర్తీ చేయాలో ఆలోచన చేస్తున్నాం. ప్రతి రెండు మూడు నెలలకు ఫలితాలను ప్రకటిస్తాం. మూడు నుంచి గరిష్టంగా 6 నెలల కాలంలో ఉద్యోగాల్లో చేరాలా చర్యలు తీసుకుంటాం. టీజీపీఎస్సీకి దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఉద్యోగాలు ఇవ్వడం ఎప్పటికీ సాధ్యం కాదు. టీజీపీఎస్సీపై అసత్యాలు ప్రచారం చేయడం మంచిదికాదు" – బుర్రా వెంకటేశం, టీజీపీఎస్సీ ఛైర్మన్?

## రాయదుర్గం భూములకు ఏమాత్రం తగ్గని క్రేజ్

# తాజావేలంలో ఎకరా భూమి రూ.204 కోట్లు

రాయదుర్గం భూముల డిమాండ్ ఏమాత్రం తగ్గడం లేదు. ఇవాళ టీజీఐఐసీ నిర్వహించిన వేలంలో ఎకరం ధర రూ.204 కోట్లు పలికింది. రాయదుర్గంలో ప్లాట్ నంబర్ – 4కు చెందిన 5 ఎకరాల 9 గుంటల భూమికి టీజీఐఐసీ వేలం నిర్వహించింది. ఈ భూములను వంశీరామ్? బిల్డర్స్? సంస్థ సొంతం చేసుకుంది. ఎకరం రూ.204 కోట్లు పలకడంతో టీజీఐఐసీకి ఇవాల్టి వేలంలో వేయి కోట్లకు పైగా ఆదాయం లభించింది.



**కోటి చొప్పున పెంచుకుంటూ**

ఈరోజు ఉదయం 11గంటలకు ప్రారంభమైన ఈ ఆక్షన్?లో పలు సంస్థలు పాల్గొన్నాయి. ప్రారంభ ధర 139 కోట్ల రూపాయల నుంచి ప్రారంభమైన వేలం సాయంత్రం 5 గంటల వరకు కొనసాగింది. ఐటీ కారిడార్?లో ప్రధాన ప్రాంతంలో ఈ భూమి ఉండటంతో స్థిరాస్తి సంస్థలు పోటీ పడ్డాయి. ఒక్కో సంస్థ కోటి పెంచుకుంటూ బిడ్డింగ్ దాఖలు చేశాయి. ఇలా ఏకంగా ఎకరా 200 కోట్ల రూపాయలు దాటింది. 204 కోట్ల రూపాయలకు ఫైనల్ బిడ్డింగ్ దాఖలు చేసిన వంశీరాం బిల్డర్స్ కు టీజీఐఐసీ భూమిని అప్పజెప్పనుంది. అక్టోబర్?లో నిర్వహించిన భూమి వేలంలోనూ వంశీరాం బిల్డర్స్ 160కోట్ల రూపాయలు చెల్లించి ఎకరా భూమిని దక్కించుకుంది.

**వేలంతో రూ.2529కోట్ల ఆదాయం**

టీజీఐఐసీ నిర్ధారించిన ప్రారంభ ధరతో పోలిస్తే 46 శాతానికి పైగా ధర పెరిగింది. ఈ భూమి వేలం వల్ల టీజీఐఐసీ 1038 కోట్ల రూపాయల ఆదాయం రానుంది. రెండు రోజుల క్రితం టీజీఐఐసీ నిర్వహించిన భూమి వేలంలోనూ ఎకరా 237 కోట్ల రూపాయలు పలికింది. సత్వ నాలెడ్జి సిటీ పక్కనే రెండు రహదారులను కలిపే విధంగా ఉన్న భూమికి ఎకరా 237 కోట్ల రూపాయలు వచ్చింది. ఈ భూమి వల్ల 1490 కోట్ల రూపాయలు టీజీఐఐసీకి వచ్చింది. రెండు విడతల్లో 11.38 ఎకరాలకు నిర్వహించిన భూవేలం వల్ల టీజీఐఐసీకి మొత్తం 2529 కోట్ల రూపాయలు వచ్చింది. గత అక్టోబర్ నిర్వహించిన భూమి వేలంలో ఎకరా ధర 177కోట్ల రూపాయలు పలికింది. ఆ ధరతో పోలిస్తే అధిక ధర నమోదు కావడం వల్ల టీజీఐఐసీ అధికారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. హైదరాబాద్ గ్లోబల్ హబ్?గా మారుతుండటం, రియల్ ఎస్టేట్?కు అవకాశాలు పెరగడం, రాయదుర్గం, నార్సింగి ప్రాంతాల్లో భూములకు రెక్కలు వచ్చాయి.

**అభివృద్ధి ప్రాజెక్టులతో భూములకు డిమాండ్**

ప్రస్తుతం రాయదుర్గం ప్రాంతంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. నగరం శివారు ప్రాంతాలు, చుట్టుపక్కల హెచ్ఎండీఏ అనేక మౌలిక వసతుల ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టింది. శామీర్‌పేట్ అవుటర్ రింగ్‌ను కలుపుతూ ప్యారడైజ్ నుంచి ఎలివేటెడ్ కారిడార్ పనులు కూడా త్వరలో ప్రారంభం కానున్నాయి. ఇంకోవైపు అవుటర్ రింగ్ రోడ్డు రావిర్యాల నుంచి ఆమన్‌గల్లు వరకు నాలుగు లైన్లలో గ్రీన్‌ఫీల్డ్ హైవేను నిర్మిస్తున్నారు. ఇది హైదరాబాద్? నగరాన్ని భారత్ ఫ్యూచర్ సిటీతో అనుసంధానం చేసేలా నిర్మాణం చేయనున్నారు.

**భవిష్యత్తులో మంచి ధరలు పలికే అవకాశం**

ఈ విధంగా అన్ని వైపులా అటు అవుటర్ రింగ్ రోడ్డు, భవిష్యత్తులో రానున్న ట్రిపుల్‌ఆర్ పైకి నగరం నుంచి చేరుకునేలా రవాణా సౌకర్యాలు సిద్ధం అవుతున్నాయి. ఈ మధ్యలో ఉన్న భూములకు భవిష్యత్తులో మంచి ధరలు పలికే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. మరోవైపు ఐటీ ప్రాంతంలో వ్యాపార, వాణిజ్య, నివాస సముదాయాలకు విపరీతమైన డిమాండ్ ఉంటోంది. బహుళ అంతస్తుల భవనాల నిర్మాణానికి ఎలాంటి ఆటంకం లేకపోవడంతో దేశంలోని అనేకమంది పోటీ పడి మరీ ఈ భూములను కొనుగోలు చేస్తున్నారు.

## యువతి నగ్న ఫోటోలు పంపి

# డబ్బులు డిమాండ్ చేసిన యువకుడు అరెస్ట్

ఓ యువతి, యువకుడు ఓ కాలేజీలో కలిసి చదువుకున్నారు. ఆ సమయంలో వారి మధ్య సాన్నిహిత్యం కుదిరింది. అది కాస్త ప్రేమకు దారితీసింది. ఆ సమయంలో వారి మధ్య నగదు లావాదేవీలు నడిచాయి. అదే వారి మధ్య చిచ్చు పెట్టింది. చివరికి విడిపోయేందుకు దారితీసింది. అయితే తాజాగా ఆ యువకుడు చేసిన పనికి యువతి కుటుంబం షాక్?కు గురికాగా సదరు యువకుడు జైలుకు పోవాల్సి వచ్చింది.

**యువతి నగ్నఫోటోలను సేకరించిన యువకుడు :**

బాలాజీనగర్?కు చెందిన యువతి, మెదక్? జిల్లా తుప్రాన్?కు చెందిన యువకుడు గతంలో ఓ కాలేజీలో బీఫార్మసీ చదువుకున్నారు. ఆ సమయంలో వారి పరిచయం కాస్త, ప్రేమగా మారింది. ఆ సాన్నిహిత్యంతో యువతి నగ్న ఫోటోలను ఈ యువకుడు సేకరించాడు. అదే సమయంలోనే వారిద్దరి మధ్య నగదు లావాదేవీలు జరిగాయి. అనంతరం నగదు విషయంలోనే గొడవలు జరిగి, వారిద్దరూ విడిపోయారు.

**లైంగిక వేధింపులు**

ఆ విషయాన్ని మనసులో పెట్టుకున్న యువకుడు ఆ యువతిని లైంగిక వేధింపులు గురిచేశాడు. రెండు రోజుల క్రితం యువతి నగ్న ఫోటోలను ఆమె సోదరుడికి పంపి రూ.50 వేల నగదు డిమాండ్? చేశాడు. దీంతో షాకింగ్? గురైన యువతి కుటుంబం జవహర్?నగర్? పోలీసులను ఆశ్రయించింది. అక్కడ జీరో ఎఫ్?ఐఆర్? నమోదు చేసిన పోలీసులు మేడ్చల్? పోలీస్? స్టేషన్?కు ఆ కేసును బదిలీ చేశారు.




యువతి కుటుంబం ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేట్?బషీరాబాద్? ఏసీపీ శంకర్?రెడ్డి తెలిపారు. యువకుడిని నిన్న సాయంత్రం అరెస్ట్? చేసినట్లు చెప్పారు. ఇవాళ ఉదయం కోర్టులో హాజరుపరిచినట్లు తెలిపారు. యువతి, యువకులు ఇద్దరూ మేజర్లేనని ఏసీపీ తెలిపారు.

## ధాన్యం కొనకపోతే కేంద్రంపై యుద్ధమే

-మొదటిపేజీ తరువాయి

ఆగకుండా చూసుకుంటున్నట్లు చెప్పిన రేవంత్?రెడ్డి.. తల తాకట్టు పెట్టైనా నిధులు ఇస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో మరో రెండున్నర లక్షల ఇళ్లను నూతనంగా మంజూరు చేస్తున్నట్లు వేదికపై నుంచే ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి ప్రకటన చేశారు. గూడెం ఉన్న ప్రతి ఒక్కరికి ఇల్లు ఇస్తామని స్పష్టం చేశారు.

"ఆదివాసీ గూడెలు, తండాల్లో గుడెసెలు కనిపించకూడదు. ఏడాది లోగా ఐటీడీఏ సహకారంతో ఆదివాసీలు, గిరిజనులందరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూలు చేస్తాం. వారంతా గౌరవంగా బతికేలా చేస్తాం. వారికి ఇళ్లు మంజూరు చేయడమే కాదు, ఇంటి నిర్మాణం కోసం కూడా సహకరిస్తాం. ఆదిలాబాద్‌లో సెప్టెంబర్ 17న మరో లక్ష గృహప్రవేశాలు చేస్తాం"

**కిషన్ రెడ్డికి సీఎం విజ్ఞప్తి**

కాళేశ్వరంలో పెట్టిన రూ.లక్ష కోట్లు గోదావరిలో కలిసిపోయాయని సీఎం విమర్శించారు. బీఆర్ఎస్ పాలనలో ఆదిలాబాద్‌లోని ప్రాజెక్టులను మాత్రం పట్టించుకోలేదని విమర్శించారు. తుమ్మడిహట్టి నిర్మించి ఆదిలాబాద్‌లోని 2 లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తామని హామీ ఇచ్చారు. తుమ్మడిహట్టి నిర్మాణం కోసం మహారాష్ట్ర సీఎంకు లేఖ రాసినా.. ఇప్పటి వరకు స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణకు సమస్య వస్తే మహారాష్ట్రకు నష్టం వస్తుందని సీఎం చెప్పారు. ఈ విషయంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి జోక్యం అవసరం అన్నారు. కిషన్ రెడ్డి దూతగా వ్యవహరించి మహారాష్ట్ర సీఎంతో మాట్లాడి తుమ్మడిహట్టి కోసం కావాల్సిన 2వేల ఎకరాలు ఇప్పించాల్సిగా సీఎం విజ్ఞప్తి చేశారు.

**ఆ బాధ్యత కేంద్రానిదే**

ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం సేకరిస్తున్న ధాన్యం మొత్తాన్ని కొనుగోలు చేయాల్సిన బాధ్యత కేంద్రానిదేనని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సేకరించే బాధ్యత తమదని, వాటిని కొనే బాధ్యత కేంద్ర ప్రభుత్వమే తీసుకోవాలని సూచించారు. ఇప్పటివరకు 62 లక్షల క్వింటాల వడ్లు కొనుగోలు చేశామని, మొత్తం 75 లక్షల క్వింటాల వడ్లు కొంటామన్నారు. ఒకవేళ కేంద్రం ముందుకురాకుంటే ఆందోళన తప్పదని రేవంత్ రెడ్డి హెచ్చరించారు.

"ధాన్యాన్ని సేకరించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిది. వాటిని కొనే బాధ్యత కేంద్రానిది. జూన్ 15 నాటికి 75లక్షల క్వింటాళ్ల వడ్లు కొంటాం. ఆ తరువాత వాటిని కొనే బాధ్యత కేంద్రానిదే. రాష్ట్రం సేకరించే 75లక్షల క్వింటాళ్ల వడ్లు, 20 లక్షల క్వింటాళ్ల మొక్కజొన్న, జొన్నలు అన్నీ కేంద్రం కొనుగోలు చేయాల్సిందే. జూన్ 15 వరకు ఇది జరగకుంటే మా కార్యాచరణ ప్రకటిస్తాం" – రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి

## మహిళలకు స్మార్ట్ కార్డులు



-మొదటిపేజీ తరువాయి

తరహాలో ఇది ఉంటుంది. మహిళల ఆధార్ కార్డు వివరాలు, ఫొటో సేకరించి చిప్‌తో అనుసంధానం చేస్తారు. అనంతరం స్మార్ట్ కార్డులు జారీ చేయనున్నారు. బస్ పాసుల తరహాలో వీటిని చూపించి మహిళలు ఉచిత ప్రయాణం చేయవచ్చు. ముందుగా ఒక డిపో పరిధిలో పైలట్ ప్రాజెక్టు తరహాలో స్మార్ట్ కార్డులు మహిళలకు జారీ చేయనున్నారు. అనంతరం వాటిల్లో వచ్చే సాంకేతిక సమస్యలను గుర్తించి పరిష్కరించనున్నారు. జూన్‌లో వీటిని అందించేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. స్మార్ట్ కార్డులతో జారీపై అవసరమైన నిధులను ఇప్పటికే ప్రభుత్వం ఆర్టీసీకి అందించింది. దీంతో స్మార్ట్ కార్డుల తయారీకి ఆర్టీసీ సిద్ధమవుతోంది. కాగా మహాలక్ష్మి పథకం డిసెంబర్ 9,2023లో ప్రారంభించారు. ఈ పథకం వచ్చాక బస్సుల్లో మహిళా ప్రయాణికుల సంఖ్య భారీగా పెరిగింది. ప్రతీ బస్సులో 65 శాతం మంది మహిళలే ఉంటున్నారు. ఇక బస్సుల్లో ఆక్యుపెన్సీ రేషియో కూడా పెరిగిపోయింది. గతంలో 70 శాతం మాత్రమే ఉండగా.. ఇది వచ్చాక 120 శాతానికి పెరిగింది.

## హైదరాబాద్‌లో పవన్‌కల్యాణ్ సభకు అనుమతి నిరాకరణ

-మొదటిపేజీ తరువాయి

చర్చనీయాంశంగా మారింది.

**అనుమతి ఇవ్వలేం**



జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్లూరి రామ్ ఈ సభ నిర్వహణకు అనుమతి కోరుతూ పోలీసులకు దరఖాస్తు చేసుకున్నారు. జూన్ 2న మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు సుమారు 2,000 మంది ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ఈ అంతర్గత సమావేశాన్ని నిర్వహించాలని పార్టీ భావించింది. అయితే, ఈ విజ్ఞప్తిని పరిశీలించిన శేరిలింగంపల్లి జోన్ డీసీపీ శ్రీనివాస్ సభకు అనుమతి ఇవ్వడం కుదరదంటూ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు.

**అక్కడి కేసులతో ఇక్కడ సమస్యలు**

ఆంధ్రప్రదేశ్‌లో ప్రొఫెసర్ కె.నాగేశ్వర్ వ్యాఖ్యలపై నమోదైన కేసులు, వాటి కారణంగా తెలంగాణలో ఏర్పడిన ఉద్రిక్త పరిస్థితులు, అలాగే కొందరు ఆంధ్రప్రదేశ్ రాజకీయ నాయకులు చేసిన వ్యాఖ్యల వల్ల తెలంగాణ ప్రజల మనోభావాలు దెబ్బతిన్నాయని దర్యాప్తులో తేలిందన్నారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు, వ్యతిరేక ఆందోళనలు జరిగే అవకాశం ఉందని తెలిపారు. అదే విధంగా ఈ సమావేశం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సమయంలో జరగనుండటంతో, భారీ స్థాయిలో నిరసనలు, ప్రదర్శనలు, ట్రాఫిక్ అంతరాయాలు ఏర్పడే అవకాశం ఉందని డిసిపి పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో సమావేశం నిర్వహిస్తే శాంతిభద్రతలకు విఘాతం కలిగే ప్రమాదం ఉందని వెల్లడించారు.

**పార్కింగ్ కూడా సరిగా లేదు**

మరోవైపు, సమావేశానికి వచ్చే సుమారు 2 వేల మంది కోసం సరిపడా పార్కింగ్ సదుపాయం లేదని వేదిక యాజమాన్యం ధృవీకరించిందన్నారు. నిర్వాహకులు పార్కింగ్ కోసం ఉపయోగించాలనుకున్న ఎఫ్‌సీఐ సొసైటీ లేఅవుట్ భూమి ప్రస్తుతం వివాదాస్పదంగా ఉండి, దానికి సంబంధించి పలు క్రిమినల్ కేసులు కోర్టులో విచారణలో ఉన్నాయని తెలిపారు. ఈ పరిస్థితులన్నింటినీ పరిగణనలోకి తీసుకుని, శాంతిభద్రతలు దృష్ట్యా జనసేన ప్రతిపాదిత సమావేశానికి అనుమతి నిరాకరిస్తున్నట్లు శేరిలింగంపల్లి డీసీపీ శ్రీనివాస్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

**సమావేశానికి కూడా అనుమతి ఇవ్వరా**

అయితే ఇది సభ కాదని, కేవలం సమావేశం నిర్వహించుకుంటున్నామని ఆ పార్టీ వైస్? ప్రెసిడెంట్ మహేందర్ రెడ్డి తెలిపారు. సమావేశమే అయినందున పోలీసులకు సమాచారం ఇస్తే సరిపోతుందని, అనుమతి ఎందుకు తీసుకోవాలని ప్రశ్నించారు. సరైన కారణాలు చెప్పకుండా పోలీసులు అనుమతి నిరాకరించారని, అందుకే అనుమతి కోసం కోర్టును ఆశ్రయించినట్లు తెలిపారు.

## ప్రేమించాడు.. పెళ్లికి మాత్రం నో'.. ప్రియుడి ఇంటి ముందు ప్రియురాలి మౌన పోరాటం

**పెళ్లి చేసుకుంటానని హామీ ఇచ్చి ఇప్పుడు మాట మార్చాడంటూ ఓ యువతి ప్రియుడి ఇంటి ముందు మౌన పోరాటానికి దిగిన ఘటన పాగుల్లపల్లి గ్రామంలో కలకలం రేపింది.**



**సికే న్యూస్ కొత్తగూడ జూన్ 1(పతినిధి : దుర్గం మురళి నేత**
కొత్తగూడ మండలం లో ప్రేమ పేరుతో తనను నమ్మించి, పెళ్లి చేసుకుంటానని హామీ ఇచ్చి ఇప్పుడు మాట మార్చాడంటూ ఓ యువతి ప్రియుడి ఇంటి ముందు మౌన పోరాటానికి దిగిన ఘటన మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం పొగుల్లపల్లి గ్రామంలో సోమవారం కలకలం రేపింది. పోగులపల్లి గ్రామానికి చెందిన బాధితురాలు భైరబోయిన మనీషా తెలిపిన వివరాల ప్రకారం.. అదే గ్రామానికి చెందిన జూల వంశీతో గత రెండేళ్లుగా ప్రేమ వ్యవహారం కొనసాగింది. ఈ క్రమంలో పెళ్లి చేసుకుంటానని నమ్మించి తనతో సన్నిహితంగా ఉన్నాడని, అయితే ఇటీవల పెళ్లి విషయం ప్రస్తావించగా నిరాకరిస్తున్నాడని ఆరోపించింది. ప్రేమించినప్పుడు ఇచ్చిన హామీలను ఇప్పుడు విస్మరించి తనను మోసం చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేస్తూ నేరుగా ప్రియుడి ఇంటి వద్దకు చేరుకున్న యువతి, తనకు న్యాయం జరిగే వరకు అక్కడి నుంచి వెళ్లబోనని చెబుతూ మౌన దీక్ష చేపట్టింది.విషయం తెలుసుకున్న గ్రామస్తులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకోగా, ఘటన గ్రామంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. యువతి ఆందోళన విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్సై రాజ్‌కుమార్ యువతితో మాట్లాడి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. చట్టపరంగా విచారణ చేపట్టి, న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఎవరికీ అన్యాయం జరగకుండా కేసును పరిశీలిస్తామని ఎస్సై హామీతో యువతి తన మౌన పోరాటాన్ని తాత్కాలికంగా విరమించినట్లు సమాచారం. అయితే ఈ వ్యవహారంపై గ్రామస్థులు, బంధువుల మధ్య చర్చలు కొనసాగుతున్నాయి. ప్రేమ కథకు ఎలాంటి ముగింపు లభిస్తుందనే ఉత్కంఠ స్థానికంగా నెలకొంది.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు పథకాల ప్రొసీడింగ్ పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే....







**సీకే న్యూస్ జోగులాంబ గద్వాల జిల్లా కెమెరామెన్ బోయ కిష్టన్న.**
పేదింటి ప్రజల సొంతింటి కల ప్రజాపాలనలోని సాధ్యమవుతుంది..ప్రజా పాలనలో పేద ప్రజల సంక్షేమం అభ్యున్నతకు కృషి చేస్తాం.
గద్వాల నియోజకవర్గం అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తాం. ఎమ్మెల్యే
ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయిన వారికి గద్వాల నియోజకవర్గంలోని అన్ని మండలాలు ఉ గద్వాల టౌన్ సంబంధించిన అర్హులైన ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు
ఎమ్మెల్యే చేతుల మీదుగా గద్వాల నియోజకవర్గం 160 మంది అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రాలను అందించడం జరిగింది.ఎమ్మెల్యే మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల ప్రకారం ఆరు గ్యారెంటీ లో భాగంగా ఇప్పటికే రెండు గ్యారెంటీ లను పూర్తి చేయడం జరిగింది. మహిళా ఫ్రీ,500 రూపాయల సబ్సిడీ గ్యాస్ సిలిండర్ల, 200 యూనిట్ల ఉచిత కరెంటు,రైతులకు రైతు రుణమాఫీ రైతు బంధు, రేషన్ కార్డులు,సన్న బియ్యం,అందించడం జరుగుతుంది.
ఎన్నో ఏళ్లుగా పేద ప్రజలు సొంత ఇంటి లేక కూలి గుడిసెలో నివసిస్తున్న వారికి ప్రభుత్వము ఐదు లక్షల రూపాయలు ఖర్చుపెట్టి ఇందిరమ్మ ఇల్లు ద్వారా ప్రతి నిరుపేద కుటుంబానికి 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లును కట్టించి ప్రతి ఒక్క పేద ప్రజల సొంతింటి కలను ఇందిరమ్మ ఇల్లు తోనే సాధ్యమవుతుందని తెలిపారు.గద్వాల నియోజకవర్గ లో మొదటి విడతగా 3500 ఇండ్లు మంజూరు కావడం జరిగింది . ఇందులో 2000 పైగా మందికి లబ్ధిదారులు ఇండ్లను కేటాయించడంతో ఇల్లు లేని పేద ప్రజలకు సొంతింటి కల నెరవేర్చు కోడానికి ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఐదు లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవడానికి ప్రభుత్వము కృషి చేయడం జరుగుతుంది. ప్రతి ఒక్కరికి వచ్చే విధంగా ప్రభుత్వం అన్ని విధాలుగా సాయ శక్తుల కృషి చేయడం జరుగుతుంది అని పేర్కొన్నారు.
దాదాపుగా 500 పైగా లబ్ధిదారులు ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేసుకొని గృహప్రవేశాలు కూడా చేయడం జరిగింది.ఇంకా 2000 మంది పైగా లబ్ధిదారులు 80% ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పనులు పూర్తి కావడం జరిగిందని తెలిపారు. త్వరలోనే జూన్ రెండున తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో రెండో విడత ఇందిరమ్మ ఇల్లు ప్రతి నియోజకవర్గానికి 2000 చొప్పున కేటాయించడం జరుగుతుంది అని పేర్కొన్నారు.
ఇందిరమ్మ ఇల్లు రాని వాళ్ళు ఎవరు కూడా అపోహలకు చెందవద్దండి దశలవారీగా ప్రతి అరులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు కచ్చితంగా ఇప్పిస్తామని తెలిపారు.అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కొరకు ప్రభుత్వం అహర్నిశలు కృషి చేయడం జరుగుతుంది రైతులు పండించిన వరి ధాన్యమును ప్రభుత్వం కొనుగోలు చేయడం జరిగిందని అని అన్నారు. మొక్కజొన్న కూడా ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతుల ఖాతాలో నిన్ననే డబ్బులు నమోదు కావడం జరిగింది అని పేర్కొన్నారు.
భవిష్యత్తులో గద్వాల నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందే విధంగా నా వంతు కృషి చేయడం జరుగుతుంది తెలిపారు.ఎవరు కూడా ఆందోళన పడాల్సిన అవసరం లేదు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను దశలవారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, జిల్లా సీనియర్ నాయకులు, అధికారులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎక్స్‌పైరీ కూల్‌డ్రింక్స్, వాటర్ బాటిళ్లను గ్రామ శివార్లలో పడేస్తున్నది ఎవరు..?

### ప్రజల ఆరోగ్యంతో చెలగాటమా..?
### అధికారుల పర్యవేక్షణ ఎక్కడ..?



**సికే న్యూస్ ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు జూన్ 01 2026:** ఏన్కూర్ మండల పరిధిలోని టిఎల్ పేట శివార్లలో, ముఖ్యంగా కాలువ కట్టల సమీప ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ఎక్స్‌పైరీ డేట్ ముగిసిన కూల్‌డ్రింక్స్ బాటిళ్లు, మినరల్ వాటర్ బాటిళ్లు పడివుండటం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. కొన్ని కంపెనీలకు చెందిన వందల సంఖ్యలో ప్లాస్టిక్ బాటిళ్లు ఒకేచోట పారవేయబడటం వెనుక ఎవరున్నారు అనే ప్రశ్న స్థానిక ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది.
గడువు ముగిసిన ఉత్పత్తులను నిబంధనల ప్రకారం ధ్వంసం చేయాల్సి ఉండగా, వాటిని రహస్యంగా గ్రామ శివార్లలో పడేయడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఒకవేళ ఈ ఎక్స్‌పైరీ కూల్‌డ్రింక్స్‌ను అక్రమంగా విక్రయించే ప్రయత్నం జరిగిందా? లేక వాటిని గుర్తు తెలియని వ్యక్తులు ఇక్కడికి తరలించి పడేశారా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రోడ్ల పక్కన, కాలువ కట్టల వద్ద ఎక్కడపడితే అక్కడ ఈ బాటిళ్లను పారవేయడం అత్యంత నిర్లక్ష్యపూరిత చర్యగా స్థానికులు మండిపడుతున్నారు. అభం శుభం తెలియని చిన్నారులు వాటిని సాధారణ కూల్‌డ్రింక్స్‌గా భావించి తీసుకుని త్రాగే ప్రమాదం ఉందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ గడువు ముగిసిన పానీయాలను చిన్నపిల్లలు లేదా ఇతరులు పొరపాటున సేవిస్తే వాంతులు, విరేచనాలు, ఫుడ్ పాయిజనింగ్ వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని పేర్కొంటున్నారు.
ఇలాంటి ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోవడం వల్ల పర్యావరణ కాలుష్యం పెరగడంతో పాటు పశువులు వాటిని తినే ప్రమాదం కూడా ఉందని గ్రామస్తులు చెబుతున్నారు. వర్షాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఈ చెత్త కాలువల్లో కలిసిపోతే నీటి కాలుష్యం పెరిగి మరిన్ని ఆరోగ్య సమస్యలకు దారితీసే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.
ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. గడువు ముగిసిన ఉత్పత్తులను సక్రమంగా నిర్వీర్యం చేయాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ, వాటిని గ్రామ శివార్లలో పడేయడం వెనుక ఎవరి ప్రమేయం ఉందో తేల్చాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.
ఇంత పెద్ద మొత్తంలో ఎక్స్‌పైరీ ఉత్పత్తులు గ్రామ శివార్లకు ఎలా చేరాయనే విషయంపై సంబంధిత అధికారులు వెంటనే దర్యాప్తు చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. అలాగే మండలంలోని కూల్‌డ్రింక్స్, మినరల్ వాటర్ డీలర్లు, గోదాములపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి ఎక్స్‌పైరీ ఉత్పత్తుల వ్యవహారంపై పూర్తి స్థాయిలో విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నారు.
ప్రజారోగ్యానికి ముప్పుగా మారుతున్న ఇటువంటి ఘటనలను అరికట్టేందుకు అధికారులు వెంటనే స్పందించి గ్రామ శివార్లలో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించడంతో పాటు భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.
త్వరలో మరిన్ని సమాచారంతో వేలుగులోకి మీ ముందుకు

# వడదెబ్బతో వృద్ధుడు మృతి



**సికే న్యూస్ మండల (పతినిధి : దుర్గం మురళి నేత**
మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం లోనికృష్ణానగర్(మడగూడ) పంచాయతీ పరిధిలో వడదెబ్బతో వృద్ధుడు (గామానికి చెందిన సోలం ఎ( రయ్య (55) మృతి చెందాడు సానికులు తెలిపిన వివరాలు (పకారం మృతుడు ఆదివారం మధ్యాహ్నం వ్యవసాయ పనుల నిమిత్తం పోలం వద్ద కు వెళ్లి పోలంలో పంట వ్యర్థాలను తోలగించి సాయంత్రం ఇంటికి వచ్చి స్పృహ తప్పి పడిపోవడం తో కుటుంబ సభ్యులు అత్యవసర చికిత్స నిమిత్తం హుటాహుటిన ఆసుపత్రికి తరస్తుండగా మార్గ మధ్యలో ఎ(రయ్య మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు సోమవారం కృష్ణా నగర్ లో మృతుడికి దహన సంస్కారాలు నిర్వహించారు దీనితో (గామంలో విషాదఛాయలు అలుముకున్నాయి

## అనుమతి లేకుండా సభలు, ర్యాలీలు నిషేధం -- ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: జిల్లా ఎస్పీ సునిత రెడ్డి ఐపీఎస్



**సీకే న్యూస్ ప్రతినిధి, వనపర్తి జిల్లా**
జూన్ 1 నుంచి 30 వరకు 30 పోలీస్ యాక్ట్ అమలు
ముందస్తు అనుమతి లేకుండా బహిరంగ సభలు, ర్యాలీలకు నిషేధం
ప్రజల సహకారంతోనే శాంతిభద్రతలు సాధ్యం : ఎస్పీ
వనపర్తి, జూన్ 1: జిల్లాలో శాంతిభద్రతలను మరింత బలోపేతం చేయడం, ప్రజల సాధారణ జీవనానికి అంతరాయం కలగకుండా చూడడం, అనవసర గుమికూడింపులను నివారించడం లక్ష్యంగా జూన్ 1 నుంచి జూన్ 30 వరకు 30 పోలీస్ యాక్ట్--1861 అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు.
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జిల్లా పరిధిలో ప్రజా జీవనానికి అంతరాయం కలిగించే లేదా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, బహిరంగ సభలు, భారీ స్థాయి సమావేశాలు నిర్వహించాలన్నా పోలీసు ఉన్నతాధికారుల ముందస్తు అనుమతి తప్పనిసరిగా పొందాలని సూచించారు. అనుమతి లేకుండా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం కఠినంగా నిషేధించబడిందని స్పష్టం చేశారు.
30 పోలీస్ యాక్ట్ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసమే ఈ నిబంధనలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.
ఏ కార్యక్రమం నిర్వహించాలన్నా ముందుగానే దరఖాస్తు చేసి అనుమతి పొందాలని ప్రజలకు విజ్ఞప్తి చేసిన ఎస్పీ, ప్రజల సహకారంతోనే జిల్లాలో శాంతిభద్రతలను సమర్థవంతంగా కొనసాగించగలమని తెలిపారు. పోలీసుల చర్యలు ప్రజల రక్షణ కోసమేనని ఆమె పేర్కొన్నారు.

# కమిషనర్ గా మీ సేవలు మరువలేనివి



**-బదిలీపై వెళ్తున్న కమిషనర్ ను సన్మానించిన జనయేత్రి ఫౌండేషన్ సభ్యులు-**

**సి కే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు :**అనతి కాలంలోనే మిర్యాలగూడ మున్సిపల్ పరిధిలో ఎన్నో సమస్యలు పరిష్కరిస్తూ ఎన్నో సేవలు చేసినటువంటి మున్సిపల్ కమిషనర్ జి శ్రీనివాస్ బదిలీపై వెళ్తున్న సందర్భంగా జనయేత్రి ఫౌండేషన్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో సోమవారం వారికి వీడ్కోలు సమావేశం తెలుపుతూ జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ మాట్లాడుతూ వార్డులలో ఎలాంటి సమస్యలు వచ్చినా వెంటనే సమస్యను తనదైన శైలిలో పరిష్కరిస్తూ అందరి మన్నలను పొందిన కమిషనర్ బదిలీపై వెళ్లడం చాలా బాధాకరమని వారు అన్నారు. వారు ఇక్కడికి వచ్చి 11 నెలలు అయినప్పటికీ ప్రజా ప్రతినిధులను అన్ని రకాల పార్టీల వారిని ఆదరిస్తూ వారి యొక్క సమస్యలను విన్నవించి వెంటనే ఎప్పటికప్పుడు పరిష్కరిస్తు వారు ఎక్కడున్నా వారి యొక్క స్థానం వారిని మరువలేరని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జునయేత్రి ఫౌండేషన్ నల్గొండ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు కొమరోజు యాదగిరి రాష్ట్ర కమిటీ సభ్యులు పోగుల సందీప్ సభ్యులు రషీద్ గణేష్ షాహీర్, సైలానీ బాబా, శ్రీనివాస్, చందు, హుస్సేన్, రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు

## చలో రేవంత్ రెడ్డి ఆదేశాలతో ప్రజా పాలన -ప్రగతి నివేదిక బస్సు యాత్ర...









**సికే న్యూస్ జోగులాంబ గద్వాల జిల్లా కెమెరామెన్ బోయ కిష్టన్న.**తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా తేదీ 02.06.2026 మధ్యాహ్నం 01:00 గంటలకు నాగర్ కర్నూలు పార్లమెంట్ సభ్యులు మల్లు రవి,ఏఐసీసీ కార్యదర్శి ,అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ .ఏ. సంపత్ కుమార్ చే బస్సు యాత్ర
మొదటి మూడు రోజులు అలంపూర్ నియోజకవర్గంలోజోగులాంబ అమ్మవారి దేవాలయం నుంచి ప్రారంభం మల్లు రవి తో కలిసి రూట్ మ్యాప్ సిద్ధం చేసిన అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్.ఎస్.ఏ.సంపత్ కుమార్!తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ప్రచారంలో భాగంగా నాగర్ కర్నూల్ పార్లమెంటులో
ప్రజా పాలన ప్రగతి నివేదిక బస్సు యాత్రను
గౌరవ నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు మల్లు రవి ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ కలిసి రేపు అనగా తేదీ జూన్ 2 వ తేదీన మధ్యాహ్నం 01:00 గంటకు అలంపూర్ జోగులాంబ అమ్మవారి దేవాలయం నుంచి ప్రారంభించబడునుజోగులాంబ అమ్మ వారి దర్శనం,మరియు వాహన పూజ అనంతరం నాగర్ కర్నూల్ పార్లమెంటు లో మొదటి మూడు రోజులు తేదీ జూన్ 2,3,4 న అలంపూర్ నియోజకవర్గంలో తదుపరి మూడు రోజులు గద్వాల్ నియోజకవర్గంలో బస్సు పర్యటన ఉంటుంది.కనుక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు అభిమానులు నాయకులు వేలాదిగా రేపు మధ్యాహ్నం 01 :00 గంటలకు జోగులాంబ అమ్మవారి ఆలయం వద్దకు పెద్ద ఎత్తున హాజరై ఈ బస్సు యాత్రను విజయవంతం చేయాల్సిందిగా పిలుపునివ్వడమైనది..

# పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం పెంచాలి.




**-- జిల్లా కలెక్టర్ అంకిత్.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 01,** ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో జిల్లా స్థాయి పర్యావరణ పరిరక్షణ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, డీఆర్ఓ పద్మావతి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ అనేది కేవలం ఒక శాఖ బాధ్యత మాత్రమే కాదని, సమాజంలోని ప్రతి వ్యక్తి బాధ్యతగా భావించి ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. వాతావరణ మార్పులు, పెరుగుతున్న కాలుష్యం, సహజ వనరుల క్షీణత వంటి సవాళ్లను ఎదుర్కొనేందుకు పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు . ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా చేపట్టనున్న కార్యక్రమాల ను గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు విస్తృతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

జూన్ 1 నుండి 12 వరకు జిల్లావ్యాప్తంగా నిర్వహించే కార్యక్రమాలు ప్రజల్లో పర్యావరణ చైతన్యాన్ని పెంపొందించేలా ఉండాలని, ప్రతి గ్రామం, విద్యాసంస్థలు , ప్రతి ప్రభుత్వ కార్యాలయం ఈ కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని సూచించారు. మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని, నాటిన ప్రతి మొక్కను పెంచి పెద్ద చెట్టుగా తీర్చిదిద్దినప్పుడే కార్యక్రమం విజయవంతమవుతుందని అన్నారు.

అనంతరం జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్ మాట్లాడుతూ ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. కార్యక్రమం విజయవంతం కావడానికి అన్ని శాఖల అధికారులు తమ తమ పరిధిలో సమన్వయంతో పనిచేయాలని కోరారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లాకు 55 లక్షల మొక్కల నాటే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామని, ఆ లక్ష్యాన్ని విజయవంతంగా పూర్తి చేసేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని సూచించారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 50 శాతానికి పైగా అటవీ విస్తీర్ణం ఉందని, అన్ని శాఖల సమన్వయం తో గత రెండు సంవత్సరాలుగా ఒక్క ఎకరం పోడు భూమి కూడా నరికివేయకుండా సంరక్షించగలిగామని తెలిపారు. జిల్లాలో పామాయిల్, జామాయిల్, వెదురు తదితర పంటల సాగు విస్తరించడంతో జిల్లా పచ్చదనంతో కళకళలాడుతోందని, రాష్ట్రంలో పచ్చదన పరిరక్షణలో జిల్లా రెండో స్థానంలో నిలిచిందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా రూపొందించిన పర్యావరణ పరిరక్షణ గోడపత్రికను జిల్లా కలెక్టర్ అంకిత్ ఆవిష్కరించారు. అనంతరం అటవీ శాఖ సిబ్బంది విధుల నిర్వహణలో భద్రతకు ఉపయోగపడే సేఫ్టీ కిట్లను కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.

సమావేశంలో అటవీ శాఖ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మహిళా కమిషనర్ ను కలిసిన సామాజిక సేవాకర్త

- సామాజిక సేవాకర్త జింకల భాస్కర్



**నేరేడుచర్ల సికె న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషనర్ గా నియామకమైన గద్వాల విజయలక్ష్మి మరియు మహిళా కమిషనర్ నెంబర్ గా ఎన్నికైన కాసోజు శంకరమ్మ ను సామాజిక సేవాకర్త జింకల భాస్కర్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి మహిళల అభివృద్ధి కొరకు పాటుపడాలని మహిళా సంక్షేమ ధ్యేయంగా పనిచేయాలని వారు కోరారు మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరగా పరిష్కరించాలని వారు కోరారు మహిళా కమిషనర్ సానుకూలంగా స్పందించే జింకల భాస్కర్ ను అభినందించారు

## మత్స్య సహకార సంఘం నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 1.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ప్రొద్దుటూరు గ్రామంలో మత్స్య సహకార సంఘం ఎన్నికల అధికారి అసిస్టెంట్ రిజిస్ట్రార్ వి అశోక్ కుమార్ అధ్యక్షతన సోమవారం ప్రొద్దుటూరు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు నూతన కమిటీ అధ్యక్షుడిగా దాసబోయిన రాజు ఎన్నిక కాగా ఉపాధ్యక్షుడిగా పెద్దబోయిన సత్తయ్య కార్యదర్శిగా పెద్దబోయిన వెంకటేశం కార్యవర్గ సభ్యులుగా బుంగమట్ల నరసింహ తాళ్ల సత్తయ్య బోళ్ల శేఖర్ పెద్దబోయిన అభిరామ్ పెద్ద బోయిన హరిలను ఎన్నుకున్నారు ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో సంఘం పెద్దలు సభ్యులు పాల్గొన్నారు.

## బండి వెంకటేశ్వర్లుకు నివాళులర్పించిన తెలుగుదేశం పార్టీ నాయకులు

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** తిర్లాపురం గ్రామంలో మాజీ సర్పంచి బండి రమాదేవి వారి భర్త రామారావు తండ్రి బండి వెంకటేశ్వర్లు అనారోగ్యంతో సోమవారం నాడు మరణించినారు వారి మృతదేహాన్ని సందర్శించి వారికి నివాళు లర్పించిన చింతకాని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తేలుకుంట్ల శ్రీనివాసరావు మరియు తిమ్మినేనిపాలెం గ్రామ శాఖ అధ్యక్షులు సామినేని అప్పారావు మరియు నాయకులు గోదా రవీందర్ తదితరులు వారి కుటుంబానికి ప్రగాఢ సంతాప సానుభూతిని తెలియజేసినారు ఈ కార్యక్రమం



తదితరులు పాల్గొన్నారు

## కొబ్బరికాయ కొట్టి ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశాన్ని ప్రారంభించిన సర్పంచ్.



ఎమ్మెల్యే సహకారంతో ప్రారంభించిన గ్రామ సర్పంచ్ రేసు బుచ్చి రెడ్డి.

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 1.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలో ఉన్న

కంచనపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం లో భాగంగా జక్క లతా రఘుపతి రెడ్డి గృహప్రవేశాన్ని గ్రామసర్పంచ్ సర్పంచుల పోరం మండల అధ్యక్షులు రేసు బుచ్చి రెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించినారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వీర పాక సుధాకర్ వార్డు మెంబర్లు నిమ్మ రెడ్డి మమత వడ్డెబోయిన ధనలక్ష్మి చిట్యాల వనజ పల్లపు నాగరాజు కార్యదర్శి సరిత కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు జక్కజంగా రెడ్డి ఎడమ నర్సిరెడ్డి పన్నాల మల్లారెడ్డి కారోబార్ వడ్డెబోయిన వెంకటేశం కొలి చెలిమి అంజయ్య మెరుగు అంజయ్య శ్రీకాంత్ శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## .పేదల ఆశయాలకు రూపం - ఇందిరమ్మ ఇల్లు.

ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సౌజన్యంతో.

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఒకటి.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని మొగిలిపాక గ్రామం లో ముద్దసాని సోమిరెడ్డి రాధిక ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించడం జరిగింది. ఇందిరమ్మ ఇల్లు తనకి రావడం ఎంతో ఆనందంగా ఉందని, ఒక్క కాంగ్రెస్ పార్టీ వల్లనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని ఎంతో సంతోషపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మామిడి సత్తిరెడ్డి మాట్లాడుతూ,పేద ప్రజల ఎన్నో ఏళ్ల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సాకారం చేసిందని . ఈ పథకం వల్ల వేలాది కుటుంబాలు సంతోషంగా తమ కొత్త జీవితాన్ని ప్రారంభిస్తున్నాయి.. ప్రజల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని అమలు చేస్తున్న ఈ కార్యక్రమం పట్ల తెలంగాణ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పబ్బు ఎల్లయ్య గౌడ్ పంచాయతీ సెక్రెటరీ పావని



యాస అంజిరెడ్డి మొగిలిపాక పాపయ్య, మహంకాళి సిద్దయ్య చారి నరేందర్ చారి, రచ్చ యాదగిరి జక్కుల ముత్యాలు నిశాకర్ రెడ్డి ముద్దసాని జైపాల్ రెడ్డి జడిగా వెంకన్న జడిగా నరసింహ చెన్నారం మహేష్ మొగిలిపాక శ్రీకాంత్ ఉక్కుర్తి నవీన్ పాల్గొన్నారు.

## పడిశాల గోపి పార్థివ దేనికి నివాళులర్పించిన సర్పంచ్ మరియు సెక్రెటరీ ఉ పంచాయతీ సిబ్బంది.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి** నాగులవంచ గ్రామ పంచాయతీ లో ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేస్తున్న పడిశాల.గోపి అకాల మరణం చెందడం పట్ల చింతిస్తూ... శోఖాతప్త హృదయాలతో "అశ్రు నివాళులు" అర్పిస్తూ....గోపి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ...వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన గ్రామ సర్పంచ్ నారగాని రాంబాయి సెక్రెటరీ బుద్దే చిరంజీవి మరియు గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు

ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

## జోగు పిచ్చిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

ధ్వంసం అయిన ఇంటి పై కప్పును పరిశీలిస్తున్న గ్రామ ఉప సర్పంచ్ జోగు అరవింద్ రెడ్డి



**గరిడేపల్లి సి కె న్యూస్ ప్రతి నిధి సందీప్ నాయక్ గుగులోతు** మండల పరిధిలోని పొనుగోడు గ్రామానికి చెందిన కోల రాములు ఇంటి పైకప్పు పూర్తిగా దెబ్బతిని కూలిపోయే దశలో ఉండి, వర్షానికి తడుస్తూ, ఎండకు ఎండుతూ కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న జోగు పిచ్చిరెడ్డి ఫౌండేషన్ కోశాధికారి, గ్రామ ఉపసర్పంచ్ జోగు అరవింద రెడ్డి. మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి ఇంటికి సరిపడా రేకులను అందించి. ఇంటి పై కప్పును పునర్నిర్మానం చేసి సుమారు 15 వేల రూపాయల ఖర్చుతో ఆ కుటుంబానికి అండగా నిలిచారు. ఈ సందర్భంగా అరవింద్ రెడ్డి మాట్లాడుతూ. నిరుపేదలు ఆపదలో ఉన్న కుటుంబాలకు సహాయం చేయడమే జోగు పిచ్చిరెడ్డి ఫౌండేషన్ లక్ష్యమని తెలిపారు. గత 30 సంవత్సరాలుగా సేవలు అందిస్తూ గ్రామంలో మండలంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించామని, భవిష్యత్తులో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. ఫౌండేషన్ సేవలను పలువురు స్థానికులు అభినందించారు.

## ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు ప్రారంభించిన సర్పంచ్.

గ్రామ సర్పంచి బొడిగె లింగస్వామి.





**సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 1.** లింగరాజుపల్లి గ్రామంలో బోడిగే తారకమ్మా గారి ఇందిరమ్మ ఇండ్ల నూతన గృహప్రవేశంలో భాగంగా గ్రామ సర్పంచ్ బోడిగే లింగస్వామి మరియు ఉపసర్పంచ్,పాలకవర్గం మరియు పంచాయతీ కార్యదర్శి మరియు ఇందిరమ్మ ఇండ్ల కమిటీ, గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

## నేరేడు గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్ దూసరి నేతాజీ



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** డిప్యూటీ సీఎం మంజూరు చేసిన జవీ=ఖీ చెక్కులు పంపిణీ: డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క్ ద్వారా మంజూరు అయినా 3 చెక్కులు ను నేరడ గ్రామ సర్పంచ్ దూసరి నేతాజీ పంపిణీ చేశారు .పులిపాటి ఎర్రబాబు ,ాఖ .జానిమియా ,బత్తుల కృష్ణ ,కందిమళ్ల వెంకటేశ్వర్లు కి సంబంధించిన చెందిన చెక్కులు ను సర్పంచ్ అందజేశారు. ఈ సందర్భం గా మాట్లాడుతు నేడు నేరడ గ్రామానికి కి చెందిన నలుగురికి 3లక్షల ముప్పై ఐదు వేయాల రూపాయలు చెక్కులు ను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఏఎతీట ాాజ లు ద్వారా మంజూరు చేశారు అని వారికి మా నేరడ గ్రామ ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు మంకెన నాగేశ్వర్ రావు ,నాయకులు చెవుల తిరుపతి రావు, రాగం లింగ బాబు గోగుల వెంకట్ రావు,బత్తుల కృష్ణ పాటు పలువురు పాల్గొన్నారు

## తుల్జా భవాని అమ్మవారి యాత్రకు వెళ్లిన గిరిజన భక్తులు

గార కుంట తండా గిరిజన భక్తులు



**గరిడేపల్లి సీకే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్** గుగులోతు మహారాష్ట్ర రాష్ట్రంలో కొలువుదీరి ఉన్న తులజాపూర్ అమ్మవారి తుల్జా భవాని యాత్రకు మండల పరిధిలో ఉన్న గారకుంట తండ గ్రామానికి చెందిన భక్తులు ఈరోజు అమ్మవారి యాత్రకు బయలుదేరడం జరిగింది కోరిన కోర్కెలు తీర్చే గిరిజన భక్తులు దైవంగా భావించే తుల్జా భవాని భక్తుల పాలిట కల్పవల్లివై కోరికలు తీరుస్తుందని గ్రామానికి చెందిన గిరిజన భక్తులు ప్రత్యేక బస్సులో అమ్మవారి యాత్రకు బయలుదేరడం జరిగింది ఈ యాత్ర ఆరు రోజులపాటు కొనసాగుతుందని మహారాష్ట్ర మరియు తదితర పుణ్యక్షేత్రాలు తిరిగి గ్రామానికి రావడం జరుగుతుందని అన్నారు అమ్మవారి యాత్రకు బయలుదేరిన వారిలో జలంధర్ బాలకృష్ణ పుల్ సింగ్ రవి టీచర్ సర్జన్ నాగు రామ్ కోటి రామాంజనేయులు దశరథ్ మోహన్ , శ్రీకాంత్ సుక్కో గిరిజన భక్తులు తదితరులు పాల్గొన్నారు

## చింతకానిలో కొనసాగుతున్న వివోఏ ల సమ్మెకు పాతర్లపాడు ఉప సర్పంచ్ దారెల్లి సురేష్ మద్దతు



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని : చింతకాని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట గత 15 రోజులుగా శాంతియుతంగా నిరవధిక సమ్మె నిర్వహిస్తున్న గ్రామ దీపికలు (వివోఏలు)కు పాతర్లపాడు గ్రామ ఉప సర్పంచ్ దారెల్లి సురేష్ సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామ దీపికలు గత 25 సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్నప్పటికీ, వారి కుటుంబాల పోషణకు ఆ వేతనాలు ఏమాత్రం సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న జీవన వ్యయాల దృష్ట్యా గ్రామ దీపికలకు నెలకు కనీసం రూ.25,000 వేతనం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు.

అలాగే సామాజిక భద్రతలో భాగంగా గ్రామ దీపికల కుటుంబాలకు జీవిత బీమా సౌకర్యం కల్పించాలని, సీనియారిటీతో పాటు ఉన్నత విద్యార్హతలు కలిగిన వారిని ఎస్ ఈ ఆర్ పి గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థలో కమ్యూనిటీ కోఆర్డినేటర్లుగా (సీసీలు) పదోన్నతి ఇవ్వాలని సూచించారు. గ్రామ దీపికలకు అన్యాయం జరుగుతున్న జీవో నెం.58ను సవరించి వారి హక్కులను పరిరక్షించాలని డిమాండ్ చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం గ్రామ దీపికల న్యాయమైన డిమాండ్లపై సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరిన దారెల్లి సురేష్, రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రులు వెంటనే జోక్యం చేసుకుని వారి కనీస డిమాండ్లను నెరవేర్చి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో సమ్మెలో పాల్గొంటున్న వివోఏలు, సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బండి.వెంకటేశ్వర్లు కి నివాళులు అర్పించిన లింగాల




సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని మండలం తిర్లాపురం గ్రామ మాజీ సర్పంచ్ బండి.రమాదేవి రామారావు మామ బండి.వెంకటేశ్వర్లు హటన్మరణం చెందిన విషయం తెలుసుకున్న జడ్పీ మాజీ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ మధిర నియోజకవర్గం ఇన్చార్జి శ్రీ లింగాల కమల్ రాజు ఆ గ్రామానికి వెళ్లి వెంకటేశ్వర్లు గారి పార్ధీవ దేహానికి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనం నిర్మాణం కోసం తన సొంత ఇంటి స్థలం ఇచ్చి గ్రామ పంచాయతీ భవనం నిర్మించడానికి సహకరించారు అన్నారు గ్రామ అభివృద్ధి లో వారి కుటుంబం పాత్ర మరవలేదని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు మంకెన.రమేష్ బొడ్డు.వెంకట రామారావు గురజాల హనుమంత రావు వంకాయలపాటి లచ్చయ్య గడ్డం శ్రీనువాసరావు సర్పంచ్ కొండూరు పరిశుద్ధ రావు మాజీ సర్పంచ్ చాట్ల సురేష్ మదార్ నరసింహా రావు యువజన నాయకులు కోపూరి నవీన్ మీరా సాహెబ్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉదయ్ అసోసియేషన్ సాధించిన మహా విజయం....

**గద్వాల కలెక్టరేట్ ముట్టడి సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్.**





సీ కే న్యూస్:జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ ని మన ఉదయ్ రాష్ట్ర మరియు జిల్లా కమిటీ సభ్యులం కలిసి దివ్యాంగుల ప్రధాన సమస్యలపై వినతిపత్రాలు సమర్పించాము మన డిమాండ్లపై కలెక్టర్ అత్యంత సానుకూలంగా స్పందిస్తూ విప్లవాత్మకమైన హామీలు ఇచ్చారు. కలెక్టర్ ముఖ్యమైన హామీలు ఉద్యోగ అవకాశాలు: నిరుద్యోగ దివ్యాంగుల రెజ్యూమేలను స్వయంగా స్వీకరించి,జిల్లాలో రాబోయే కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగాలలో దివ్యాంగులకే మొదటి ప్రాధాన్యత ఇస్తామని మాట ఇచ్చారు.డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు: చట్టప్రకారం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయిం పులో దివ్యాంగులకు 5% రిజర్వే షన్ తూచా తప్పకుండా కల్పిస్తా మని హామీ ఇచ్చారు.అంగన్వాడీ పోస్టులు: రాబోయే భారీ అంగ న్వాడీ నోటిఫికేషన్‌లో కూడా దివ్యాంగ మహిళలకు మొదటి ప్రాధాన్యత దక్కేలా చర్యలు తీసుకుంటామన్నారు.మన హక్కుల కోసం వెనకడుగు వేయకుండా పోరాడితే ఏదైనా సాధ్యమని ఈరోజు మరోసారి రుజువైంది. ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన ఉదయ్ టీమ్ సభ్యులకు, దివ్యాంగ సోదర సోదరీమణు లందరికీ పేరుపేరునా హృదయ పూర్వక ధన్యవాదా లుజోగులాంబ గద్వాల జిల్లా,ఉదయ్ అసో సియే షన్ నేడు గద్వాల జిల్లా కలెక్టర్ ను కలిసినా వారిలో ఎం.శ్రీనివాసులు ఉదయ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, సి.సురేష్ రాష్ట్ర స్టేట్ జనరల్ సెక్రటరీ, కే.కొండయ్య అధ్యక్షు లు జోగులాంబ గద్వాల జిల్లా,మంజుల మహిళా అధ్యక్షురాలు,గొల్ల శేఖర్ ఉపాధ్యక్షులు,రామాంజనేయులు, జయన్న, ఊరుకుందయ్యా, ఆంజ నేయులు,వీరేష్,గంగన్న,గోవిందు, భీమన్న, హనుమంతు,తదితరులు పాల్గొన్నారు.

# పీ.ఎమ్. బ్రదర్స్ హాస్పిటల్ వైద్యుల నిర్లక్ష్యం






- ఉపాధ్యాయుడికి జీవితకాల శిక్ష వేసిన పిఎం బ్రదర్స్
- మీ భర్తకు ఏమీ కాదు, మాది గ్యారంటీ అన్న యాజమాన్యం...
- ప్రాణాలమీదకు తెచ్చి...చివరకు కాలు తొలగింపు...
- పీఎం బ్రదర్స్ హాస్పిటల్ పై గతంలోనూ కేసులు...

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,జూన్ 01: వైద్యులను దేవుళ్లుగా నమ్మి వస్తే, వారి నిర్లక్ష్యపూరిత వైద్యం వల్ల ఒక వ్యక్తి తన కాలును శాశ్వతంగా కోల్పోయిన అత్యంత విచారకరమైన ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యానగర్ గ్రామపంచాయతీ పరిధిలో వెలుగుచూసింది. బాధితుడైన నరేష్ 36 సంవత్సరాలు భార్య బానోత్ దేవి తెలిపిన వివరాల ప్రకారం మహబూబాబాద్ జిల్లా, బయ్యారం మండలం, బంజార తండాకు చెందిన బానోత్ నరేష్ వయస్సు36 వృత్తి టీచర్ మే 2వ తేదీన కుటుంబ సభ్యులతో కలిసి తిరుపతి వెళ్తుండగా చీరాల రైల్వే స్టేషన్‌లో ప్రమాదానికి గురయ్యారు. ఈ ప్రమాదంలో ఆయన ఎడమ తొడ, కుడి కాలి వేళ్లు, వెన్నుముక, ఛాతి ఎముకలు విరిగాయి.చీరాల అపోలో ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స అనంతరం, గతంలో ఉన్న నమ్మకంతో బాధితుడిని కొత్తగూడెంలోని పీ.ఎమ్. బ్రదర్స్ హాస్పిటల్ కు తరలించారు.మీ భర్తకు ఏమీ కాదు, మాది గ్యారంటీ అని హాస్పిటల్ యాజమాన్యం ఇచ్చిన భరోసాతో మే 5వ తేదీన అక్కడ చేర్పించారు

**.మూడు సర్జరీలు.. కుళ్ళిపోయిన కాలు!**

హాస్పిటల్‌లో చేరిన ఐదు రోజుల్లో డాక్టర్ మురళీ కృష్ణ, డాక్టర్ ప్రవీణ్ కుమార్ లు వరుసగా మూడు సర్జరీలు నిర్వహించారు. అయితే సర్జరీ జరిగిన రెండు రోజులకే నరేష్ కాలు నల్లగా మారుతుండడం తో కుటుంబ సభ్యులు ఆందోళనతో వైద్యులను ప్రశ్నించారు. దానికి వైద్యులు నిర్లక్ష్యంగా సమాధానమిస్తూ, సర్జరీ తర్వాత అలానే ఉంటుందని, మెల్లగా తగ్గుతుందని నమ్మబలికారు. డిశ్చార్జ్ చేస్తామన్న తేదీకి ముందు రోజు (మే 22న) సిటీ స్కాన్ తీయించగా, అప్పటికే కాలు తీవ్రంగా ఇన్‌ఫెక్షన్ అయినట్లు తేలింది. తప్పును కప్పిపుచ్చుకునేందుకు వైద్యులు బాధితులను విజయవాడలోని ప్రజా వైద్యశాలకు పంపించారు.

**నిమ్స్ ఆసుపత్రిలో కాలు తొలగింపు**

విజయవాడ ప్రజా వైద్యశాల వైద్యులు కేసు తీవ్రతను చూసి, ఇది పూర్తిగా పీ.ఎమ్. బ్రదర్స్ హాస్పిటల్ వైద్యుల నిర్లక్ష్యం వల్లే జరిగిందని, కాలు వెంటనే తీసేయాలని తేల్చి చెప్పారు. అనంతరం హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రికి వెళ్లగా, అక్కడ కూడా పరిస్థితి విషమించడంతో వైద్యులు మొదట చేర్చుకోవడాని కి నిరాకరించారు. బాధితులు ప్రాధేయపడడంతో చివరకు చేర్చుకుని, ఇన్‌ఫెక్షన్ శరీరాంతటా పాకకుండా ఉండడానికి నరేష్ ఎడమ కాలిని పూర్తిగా తొలగించారు.

రూ. 6 లక్షలు వసూలు.. బిల్లులు అడిగితే బెదిరింపులు

వైద్యం కోసం పీ.ఎమ్. బ్రదర్స్ హాస్పిటల్‌కు ఫోన్ పే ద్వారా రూ. 1,50,000/- నగదు రూపంలో రూ. 4,50,000/- కలిపి మొత్తం రూ. 6,00,000/- చెల్లించారు. మధ్యలో డబ్బులు సర్దడం కొద్దిగా ఆలస్యమైనప్పుడు వైద్యులు చికిత్స కూడా నిలిపివేసి వేధించారు. వీటికి తోడు మందుల కోసం మరో లక్ష రూపాయలు ఖర్చయ్యాయి.

తీరా కాలు పోయిన తర్వాత బాధితురాలైన బానోత్ దేవి హాస్పిటల్‌కు వచ్చి ట్రీట్‌మెంట్ బిల్లులు అడగగా, హాస్పిటల్ యాజమాన్యం అకౌంటెంట్ అత్యంత అహంకారంతో వ్యవహరించారు.మేము బిల్లులు ఇవ్వము, ఎక్కడ కేసు పెట్టుకుంటారో పెట్టుకోండి, ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి.మమ్మల్ని ఎవరూ ఏమీ చేయలేరు అంటూ బెదిరింపులకు దిగారు.

**న్యాయం కోసం బాధితురాలి ఆవేదన:**

నా భర్తకు సరైన సమయంలో సరైన వైద్యం అందించకపోవడం వల్లే ఆయన కాలు పోయిందని నిమ్స్ ప్రజా వైద్యశాల డాక్టర్లు స్పష్టం చేశారు. నా భర్తను అంగవైకల్యానికి గురిచేసి, మా కుటుంబాన్ని రోడ్డున పడేసిన పీ.ఎమ్. బ్రదర్స్ డాక్టర్లు మురళీ కృష్ణ, ప్రవీణ్ కుమార్, హాస్పిటల్ ఎండి గుగులోత్ భీమారావు, అకౌంటెంట్ కునుసోత్ షణ్ముక్ లపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలి. ఉన్నతాధికారులు, పోలీసులు స్పందించి మాకు న్యాయం చేయాలి,అని బాధితురాలు బానోత్ దేవి కన్నీరుమున్నీరవుతూ వేడుకుంటున్నారు. ఇది పిఎం బ్రదర్స్ హాస్పిటల్ లో గత సంవత్సరం జూన్ మాసంలో చనిపోయిన వ్యక్తికే ట్రీట్మెంట్ ఇచ్చారంటూ చుంచుపల్లి పోలీస్ స్టేషన్లో బాధితులు కేసు పెట్టినారు. చనిపోయిన కుటుంబానికి డబ్బులు ముట్ట చెప్పి చేతులు దులుపుకున్నారు. ఆనాటి డిఎంహెచ్వో భాస్కర్ నాయక్ ఆదేశాల మేరకు డిప్యూటీ డిఎంహెచ్వో జయలక్ష్మి పీఎం బ్రదర్ హాస్పిటల్ లో పర్యవేక్షించి రిపోర్టును అందజేసినారు ఆ కేసు జరిగి సంవత్సరకాలం అవుతున్న ఇప్పటివరకు పియం బ్రదర్ హాస్పిటల్ పై చర్యలు తీసుకోకపోవడం సంవత్సరం లోపే మరల ఇంకొక సంఘటన జరగడం బాధితులు రోడ్డున పడడం జరుగుతుంది కానీ హాస్పిటల్ పై కానీ డాక్టర్లపై కానీ అధికారులు చర్యలు తీసుకోకపోవడం తో ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయి. తప్పు చేసిన డాక్టర్ల ను డాక్టర్లే రక్షిస్తున్నారా ? ఒకసారి ఆలోచించండి మీ దగ్గరికి వస్తే ఆరోగ్యంగా తిరిగి వెళ్తామని భరోసాతో వస్తున్న వారికి ప్రాణాలు తీయడం తప్పుని కప్పించుకునే ప్రయత్నాలు చేయడం వారిని కాపాడడం కొరకు ఉన్నతాధికారులు ప్రయత్నాలు చేయడం కరెక్టేనా ? మీ కుటుంబాలలో ఇటువంటి సంఘటనలు ఎదురైతే ఏంటి పరిస్థితి మీరు ఊరుకుంటారా ? ఒకసారి ఆలోచించండి ఎంతో భవిష్యత్తు ఉన్న ఉపాధ్యాయుడు నరేష్ కు ఇద్దరు చిన్నపిల్లలు ఎందరో జీవితాలను చక్కదిద్దాల్సిన ఉపాధ్యాయుడు వారి నిండు జీవితాన్ని డాక్టర్లను హాస్పటల్ ని నమ్మి వస్తే వారికి జీవితకాల శిక్ష వేయడం సభవేనా అనే అంటున్న ప్రజలు. ఏది ఏమైనా ఆ కుటుంబానికి న్యాయం జరగాలి పి ఎం బ్రదర్స్ ఆస్పటల్ ముసివేయాలి డాక్టర్లను శిక్షించాలి అని వేడుకుంటున్న బాధిత కుటుంబాలు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలి.



జిల్లా కలెక్టర్ అంకిత్.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 01,ఐడీఓసీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యచందన, డి ఆర్ ఓ పద్మావతి తో కలసి ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులను స్వీకరించి సమగ్రంగా పరిశీలించారు. జిల్లాలోని పలు మండలాలు, గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ వ్యక్తిగత, సామూహిక సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారంలో శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని తెలిపారు. ప్రతి వినతిపత్రాన్ని బాధ్యతాయుతంగా పరిశీలించి తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. వెంటనే పరిష్కరించగల సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని, మిగిలిన సమస్యలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు.

**ప్రజావాణిలో స్వీకరించిన కొన్ని దరఖాస్తులు:**

చుంచుపల్లి మండలం రాందాస్ తండాకు చెందిన లక్ష్మీబాయి తాను బీ.ఎస్సీ వరకు విద్యాభ్యాసం పూర్తి చేశానని, కుటుంబ ఆర్థిక పరిస్థితులు బలహీనంగా ఉన్నందున ఏదైనా ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. దీనిని పరిశీలించిన కలెక్టర్ తగు చర్యల నిమిత్తం జిల్లా ఉపాధి కల్పన అధికారికి ఎండార్స్ చేశారు.

అన్నపురెడ్డిపల్లి మండలం రాజాపురం గ్రామానికి చెందిన ప్రమీల తన భర్తతో కలిసి శారీరక దివ్యాంగులమని, సొంత ఇల్లు లేకపోవడంతో గృహలక్ష్మి పథకం కింద ఇల్లు నిర్మించుకునేందుకు ఆర్థిక సహాయం అందించాలని కోరుతూ దరఖాస్తు సమర్పించారు. దీనిని పరిశీలించిన కలెక్టర్ తగు చర్యల నిమిత్తం పీడీ, హౌసింగ్ శాఖ అధికారికి ఎండార్స్ చేశారు.

చుంచుపల్లి మండలానికి చెందిన మాలోతు బద్రు తనకు సర్వే నంబర్ 118/1లో 2 ఎకరాల 20 గుంటల సాగుభూమి ఉన్నప్పటికీ, పట్టాదారు పాసుపుస్తకం 20 గుంటలకు మాత్రమే జారీ అయిందని, మిగిలిన 2 ఎకరాల భూమికి కూడా పట్టాదారు పాసుపుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేశారు. దీనిని పరిశీలించిన కలెక్టర్ తగు చర్యల నిమిత్తం చుంచుపల్లి తహసీల్దార్‌కు ఎండార్స్ చేశారు.

అన్నపురెడ్డిపల్లి మండలం శాంతినగర్ గ్రామానికి చెందిన షేక్ గాలిబ్ సాహెబ్ తాను ఎం.ఏ. (తెలుగు), బి.ఎడ్. వరకు చదివానని, 75 శాతం అంగవైకల్యం కారణంగా కుటుంబ పోషణ భారంగా మారిందని, తమ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏదైనా ఉపాధి అవకాశం కల్పించాలని కోరుతూ దరఖాస్తు సమర్పించారు. దీనిని పరిశీలించిన కలెక్టర్ తగు చర్యల నిమిత్తం జిల్లా విద్యాశాఖ అధికారికి ఎండార్స్ చేశారు.

మణుగూరు మండలం బెస్తగూడెం గ్రామానికి చెందిన కంపేర్ల పాపయ్యకు మణుగూరు మండలం రామానుజవరం రెవెన్యూ గ్రామంలోని సర్వే నంబర్ 104లో 2 ఎకరాల 22 గుంటల భూమి ఉందని, సింగరేణి ఓసీ విస్తరణలో భాగంగా 1 ఎకరం 38 గుంటలకు మాత్రమే సర్వే నిర్వహించారని, మిగిలిన భూమిని సర్వే చేయకపోవడంతో జీవనాధారం కోల్పోతున్నానని పేర్కొంటూ మిగిలిన భూమిని కూడా సర్వే చేయాలని కోరారు. దీనిని పరిశీలించిన కలెక్టర్ తగు చర్యల నిమిత్తం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (ఎస్‌డీసీ-ఎల్ఏ)కు ఎండార్స్ చేశారు.

కొత్తగూడెం పట్టణంలోని గణేష్ బస్తీ వాసులు తమ ప్రాంతంలో కోతుల బెడద అధికంగా ఉందని, చిన్నారులు, మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంటూ చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిని పరిశీలించిన కలెక్టర్ తగు చర్యల నిమిత్తం కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ అధికారులకు ఎండార్స్ చేశారు.

ఈ కార్యక్రమంలో అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రంగాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభం



పెబ్బేరు జూన్01 (సి కే న్యూస్)రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మెఘారెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఇందిరమ్మ ఇండ్లు' పథకం ప్రారంభోత్సవ వేడుకలు పెబ్బేరు మండలంలో పండుగ వాతావరణంలో జరిగాయి.ఇందులో భాగంగా సోమవారం పెబ్బేరు మండలం రంగాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన 31ఇందిరమ్మ ఇండ్లను గ్రామ ఉప సర్పంచ్ పెద్దింటి నందీశ్వర్, మార్కెట్ కమిటీ చైర్మన్ గౌని ప్రమోదిని రెడ్డి,ఎంపీడీఓ వెంకటేశ్వర్లు స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు కలిసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా లబ్ధిదారుల సమక్షంలో రిబ్బన్ కట్ చేసి, గృహప్రవేశం చేయించారు. అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ గౌని ప్రమోదిని రెడ్డి మాట్లాడుతూ.. పేదల సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్ల పథకం వర్తింపజేస్తామని, దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తున్నారన్నారు.తమకు సొంతింటి భాగ్యం కల్పించినందుకు లబ్ధిదారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మెఘారెడ్డికి, స్థానిక నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ రాజు,పంచాయతీ కార్యదర్శి ప్రదీప్ కుమార్,సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బాపన్ పల్లి రమేష్,కేశవ రెడ్డి,మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బఫర్ జోన్ లో అక్రమ సెల్లార్ నిర్మాణం చోద్యం చూస్తున్న అధికారులు

- బిల్డింగుకు అనుకొని సెల్లార్ నిర్మాణ కూలితే పరిస్థితి ఏంటి ?
- పంచాయతీ మండల జిల్లా అధికారులకు కనిపించడం లేదా ?
- కాలువలను కబ్జా చేసి షాపింగ్ లు కట్టారు కనిపించడం లేదా ?

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి జూన్ 01,** చుంచుపల్లి మండలం విద్యానగర్ గ్రామ పంచాయతీ పరిధిలో చింతలచెరువు కట్టకు అనుకొని బఫర్ జోన్ లో సెల్లర్ నిర్మాణం చేస్తున్నప్పటికీ పంచాయతీ మండల జిల్లా అధికారులకు కనిపించడం లేదా ఓ భవనానికి అనుకొని సెల్లార్ నర్మాణం చేస్తున్నారు పక్క భవనం కూలిపోతే పరిస్థితి ఏమిటి? నేషనల్ హైవే రోడ్లను ఆక్రమించి ఇసుక కంకర తో వాహనదారులకు ఇబ్బందులు రోడ్డు మీదే నే నీళ్లు నిలుస్తున్నాయి అయినా ఎవరూ పట్టించుకోరు విద్యానగర్ పంచాయతీలో ప్రజా పాలన ఉందా లేదా అన్నది ఒకసారి అధికారులు దృష్టి పెట్టాలి. భద్రాద్రి జిల్లా అంటేనే గిరిజన జిల్లా అటువంటి గిరిజన జిల్లాలో చుంచుపల్లి మండలంలో అక్రమ నిర్మాణాల జోరు ఈ మధ్యకాలంలో జోరు అందుకుంది. అక్రమ నిర్మాణాలన్నీ అధికారుల కనుసన్నలో నడుస్తున్నాయా రాజకీయ నాయకుల కనుసన్నల్లోనా లేక ప్రజలచే ఎన్నుకోబడ్డ ప్రజా ప్రతినిధుల కనుసనల్లో నడుస్తున్నాయా తెలియాల్సింది. ఇంత భారీ అక్రమ సెల్లర్ నిర్మాణం రోడ్డు పక్కనే జరుగుతుంటే అధికారులు నిద్రపోతున్నట్టా చర్యలు తీసుకోరా అని బాహాటంగానే చర్చించుకుంటున్న ప్రజలు. బఫర్ జోన్లో నిర్మాణాలే చేయకూడదు అటువంటిది బఫర్ జోన్ లో సెల్లర్ నిర్మాణం మొదలుపెట్టారు గిరిజన చట్టాలను తుంగలో తొక్కుతూ అక్రమ సెల్లార్ నిర్మాణాలు జరుగుతున్నాయి అధికారులు ఇవేమీ మాకు కనిపించవు అన్న రీతిగా వ్యవహరిస్తున్నారు ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ఈ అక్రమ సెల్లార్ నిర్మాణాలని నిలిపివేయాలని రాబోయే వర్షాకాలంలో రోడ్లు చెరువులను తలపించకుండా ఉండే వధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను వేడుకుంటున్న ప్రజలు. వర్షాలు వచ్చాక రోడ్లన్నీ జలమయం అయ్యాక అధికారులు హడావుడి చేసే బదులు ముందుగానే అనుమతులు లేని అక్రమ నిర్మాణాలను అక్రమ సెల్లర్లను జి ప్లస్ త్రీ నిర్మాణలను నిలుపుదల చేయాలని జిల్లా కలెక్టర్ స్పందించి అక్రమ నిర్మాణాలకు అండగా ఉన్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్న ప్రజలు. కాలువలను సైతం కబ్జా చేసి షాపింగ్ లు సైతం కట్టారు. వర్షం నీళ్ళు ఎటు వెళ్లాలి. కాలువల పైనే కాంప్లెక్స్ కడితే వచ్చే వర్షపు నీటు ఎటు వెళ్లాలి అధికారులకు కనిపించడం లేదా ఒకసారి చూడండి ప్రమాదాలు జరగక ముందే ఇటువంటి నిర్మాణాలు నిలుపుదల చేయాలని వేడుకుంటున్నాను ప్రజలు




# సీఎం పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు...



**సీ కే న్యూస్ జోగులంబ గద్వాల నియోజకవర్గంలో** హెలీప్యాడ్ స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే...

జూరాల ప్రాజెక్టు, గుడ్డేందొడ్డి రిజర్వాయర్, తదితర పరిశీలించడానికి వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈనెల 4న సీఎం రేవంత్ రెడ్డి ధరూరు మండలంలోని జూరాల ప్రాజెక్టు, గుడ్డేందొడ్డి రిజర్వాయర్, తదితర పరిశీలించడానికి జిల్లాలో పర్యటిస్తున్న నేపథ్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, వనపర్తి ఎస్పీ సునీత రెడ్డితో కలిసి ప్రాజెక్టు తదితర పరిసర ప్రాంతాల్లో హెలిపాడ్ నిర్మాణం, ఇతర ఏర్పాట్లను పరిశీలించారు. జూరాల ప్రాజెక్టు సమీపంలోని రేవులపల్లి గ్రామం జెన్కో క్వార్టర్స్ లో, రామాలయం పక్కన ఉన్న ఖాళీ ప్రదేశంలో,తదితర ప్రాంతాల్లో హెలిపాడ్ ఏర్పాటు చేసేందుకు చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హెలిపాడ్ నుంచి ఆయా ప్రాజెక్టను సందర్శించే దారిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీగా పోలీస్ బందోబస్తు నియమించాలన్నారు.రెండు రోజులే సమయం ఉండడంతో సీఎం పర్యటించే కాన్వాయ్ రహదారులను మరమ్మత్తు చేయించాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా కిందకు వేలాడుతున్న విద్యుత్ తీగలు ఉంటే సరి చేయించాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. అవసరమైన చోట బారికేడ్లతో పాటు ఇతర ఏర్పాట్లను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు.

ఈ పర్యటనలో గద్వాల మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతు, అదనపు కలెక్టర్ మధుమోహన్, ఆర్డీవో శ్రీనివాసరావు, డిఎస్పి మొగిలయ్య, ఇరిగేషన్ ఈఈ సంజీవ్ ప్రసాద్, ఆర్ అండ్ బిఈ ఈ ప్రగతి,విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాస్ రెడ్డి,ఇతర అధికారులు, తదితరులున్నారు.

## ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన,చేగుంట ఎంపీడీఓ చెన్నరెడ్డి,



**జూన్ 01 (సి కే న్యూస్) చేగుంట** :చేగుంట మండల్ మక్కారాజ్ పేట్ గ్రామంలో గురజాకుంట వసంత స్వామి, నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ కార్యక్రమం లో సర్పంచ్ రేఖ సురేష్ రెడ్డి తో కలిసి పాల్గొన్న ఎంపీడీఓ చిన్న రెడ్డి,హోసింగ్ డి ఈ యాదగిరి, ఈ ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ రియాజిద్దీన్, చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్,ఉపసర్పంచ్ మొగులయ్య , పంచాయతీ సెక్రటరీ మాదవి,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండల్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, జింక శ్రీనివాస్, చింతకింద రాజు, వార్డ్ సభ్యులు,ముజ్జు యాదిరెడ్డి, చేగుంట ఎఎంసి డైరెక్టర్లు ,మోజమిల్, స్టాలిన్ నర్సింలు,ఆశా వర్కలు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## బండి వెంకటేశ్వర్లుకు నివాళులర్పించిన పలువురు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** తీర్లాపురం గ్రామస్తులు శ్రీ బండి వెంకటేశ్వర్లు అకాల మరణానికి చింతిస్తూ వారి పార్థివ దేహం వద్ద పుష్పగోచ్చాలని ఉంచి పూలమాల వేసి మీ వాళ్ళ అర్పించిన నాయకులు ప్రొద్దుటూరు గ్రామ మాజీ సర్పంచ్ శ్రీ పెంట్యాల పుల్లయ్య శ్రీ వంకాయలపాటి వెంకట లచ్చయ్య తదితరులు నివాళులర్పించటం జరిగింది ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవంలో పాల్గొన్న చింతకాని మండల అధికారులు, మండల కాంగ్రెస్ నాయకులు

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కపిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన లక్ష ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా చింతకాని మండలలోని నరసింహాపురం, బొప్పారం ,రామకృష్ణాపురం గ్రామాల్లో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మండల అధికారులు,మండల కాంగ్రెస్ కమిటీ హాజరై, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు నాగమణి- అంజి దంపతుల నూతన గృహాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కన్నెబోయిన గోపి యాదవ్ మాట్లాడుతూ,లి పేదలకు సొంత ఇంటి కలను సాకారం చేయాలనే సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. తొలి విడతలో నియోజకవర్గానికి 3,500 ఇళ్లు కేటాయించగా, రాష్ట్రవ్యాప్తంగా ఒకే సమయంలో లక్ష ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం చారిత్రాత్మకమని పేర్కొన్నారు.

ఇంకా రెండు మూడు రోజుల్లో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల జాబితాను ప్రకటించి, ఇల్లు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి గృహ సౌకర్యం కల్పించే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కార్యాచరణను అమలు చేస్తారని తెలిపారు.



ఈ కార్యక్రమంలో..... ఎంపీడీవో చుంచు శ్రీనివాసరావు, హౌసింగ్ ఏ ఈ సుప్రియ,మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు, జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు నన్నాక శ్రీనివాసరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు మడుపల్లి భాస్కర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి కొప్పుల గోవింద రావు, మత్కేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బందెల నాగార్జున, మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్, మధిర నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ సట్టు వెంకటేశ్వర్లు,సర్పంచులు ఓర్సు వీరభద్రం, లోయ ఉపేందర్, ఉప సర్పంచ్ వంగూరి రమేష్,కాంగ్రెస్ నాయకులు తిరుపతి గోవిందరావు, తూము కోటేశ్వరావు, తూము అంజయ్య,కొర్లపాటి అంజి, జోనబోయిన వెంకటేశ్వర్లు, గాదె రామారావు, చిరంజీవి, చిర్ర సుబ్బయ్య, హలీం, కర్రి వెంకటేశ్వర్లు,తదితరులు పాలుగోన్నారు.

## వివో ఏల సమ్మెలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ మాజీ జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్.







**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** తెలంగాణ రాష్ట్ర ఐకెపి ఋూా లజీూజ పిలుపుమేరకు కు చింతకాని మండలం ఖమ్మం జిల్లా ఐకెపి వివో ఏలు 15వ రోజు సమ్మెలో భాగంగా మాజీ జడ్పిటిసి

చైర్మన్ లింగాల కమల్ రాజు దీ=ూ రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు వారు మాట్లాడుతూ వివో ఎ ల న్యాయమైన డిమాండ్లనుశ్రీ తక్షణమే పరిష్కరించాలని లేనిపక్షంలో వివో ఎ ల తో కలిసి ఎంతటి పోరాటానికైనా సిద్ధమని తెలియజేసినారు

వివో ఏలు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా పనిచేస్తున్నారని వారి శ్రమకు తగ్గ వేతనం చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని కోరినారు

వారికిచ్చే 5000 రూపాయలు వేతనంతో వారి కుటుంబాలు ఎలా గడుస్తాయో ఒక్కసారి ప్రభుత్వం ఆలోచించాలని ఋూా లు శ్రమ దోపిడీకి గురి అవుతున్నారని వారి న్యాయపరమైన డిమాండ్ పరిష్కరించాలని ప్రభుత్వాన్ని హెచ్చరించినారు ఇప్పుడు గ్రామీణ అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్న సీతక్క గారు ఆనాడు ప్రతిపక్షంలో ఉండి వివో ఎల కు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని అసెంబ్లీ సాక్షిగా అడిగినారు ఇప్పుడు ఆ విషయాన్ని మర్చిపోయి గ్రామీణ అభివృద్ధి సంస్థలో పనిచేస్తున్న వివో ఏ లను రోడ్లపైకి తీసుకువచ్చినారు ఒక్కసారి ఆలోచించి వారి సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు

1) వివో ఎ లకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని
2) సర్వ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని
3) అర్హులైన వివో ఏ లను సీసీలు పదోన్నతి కల్పించాలని
4) వివో ఏల కు ఆరోగ్య బీమా, ప్రమాద బీమా సౌకర్యం 20 వరకు కల్పించాలని

వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు

ఈ కార్యక్రమంలో

జిల్లా దీ=ూ నాయకులు మంకెన రమేష్ గారు, మాజీ వైస్ ఎంపీపీ గురుజాల హనుమంతరావు

కోమట్ల గూడెం సర్పంచ్ పరిశుద్ధ రావుగారు, నా గిలి గుండా మాజీ సర్పంచ్ చాట్ల సురేష్ గారుదీ=ూ నాయకులు జి శ్రీనివాస్ రావు బొడ్డు వెంకట రామారావు కొండల రావు మండల పరిధిలో పనిచేస్తున్న అందరూ వివోఏలు పాల్గొన్నారు

# సీఎం పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు...



**సి కే న్యూస్ జోగులంబ గద్వాల జిల్లా కెమెరామెన్ బోయ కిష్టన్న.** హెలీప్యాడ్ స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే.

జూరాల ప్రాజెక్టు, గుడ్డేందొడ్డి రిజర్వాయర్, తదితర పరిశీలించడానికి వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈనెల 4న సీఎం రేవంత్ రెడ్డి ధరూరు మండలంలోని జూరాల ప్రాజెక్టు, గుడ్డేందొడ్డి రిజర్వాయర్, తదితర పరిశీలించడానికి జిల్లాలో పర్యటిస్తున్న నేపథ్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, వనపర్తి ఎస్పీ సునీత రెడ్డితో కలిసి ప్రాజెక్టు తదితర పరిసర ప్రాంతాల్లో హెలిపాడ్ నిర్మాణం, ఇతర ఏర్పాట్లను పరిశీలించారు. జూరాల ప్రాజెక్టు సమీపంలోని రేవులపల్లి గ్రామం జెన్కో క్వార్టర్స్ లో, రామాలయం పక్కన ఉన్న ఖాళీ ప్రదేశంలో, తదితర ప్రాంతాల్లో హెలిపాడ్ ఏర్పాటు చేసేందుకు చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెలిపాడ్ నుంచి ఆయా ప్రాజెక్టను సందర్శించే దారిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీగా పోలీస్ బందోబస్తు నియమించాలన్నారు. రెండు రోజులే సమయం ఉండడంతో సీఎం పర్యటించే కాన్వాయ్ రహదారులను మరమ్మత్తు చేయించాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా కిందకు వేలాడుతున్న విద్యుత్ తీగలు ఉంటే సరి చేయించాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. అవసరమైన చోట బారికేడ్లతో పాటు ఇతర ఏర్పాట్లను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు.

ఈ పర్యటనలో గద్వాల మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతు, అదనపు కలెక్టర్ మధుమోహన్, ఆర్డీవో శ్రీనివాసరావు, డిఎస్పి మొగిలయ్య, ఇరిగేషన్ ఈఈ సంజీవ్ ప్రసాద్,ఆర్ అండ్ బి ఈఈ ప్రగతి, విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాస్ రెడ్డి,ఇతర అధికారులు, తదితరులున్నారు.

# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి**
చింతకాని మండల పరిధిలోని రామకృష్ణా పురం గ్రామంలోని ఇందిరమ్మ రాజ్యం, ప్రజాపాలనలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఆర్థిక, విద్యుత్, ప్రణాళిక శాఖ మంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క కృషితో గ్రామానికి చెందిన గాదె విజయ లక్ష్మి గోపి,కురాకుల హరికి వీరాంజనేయులు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇండ్లను, సోమవారం గృహప్రవేశం చేశారు .ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కన్నెబోయిన గోపి, కొప్పుల గోవింద రావు జిల్లా కార్యదర్శి, కన్నెబోయిన సీతారామ య్య లు హాజరై ఇంటిలోకి ప్రవేశం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూప్రజాపాలన ప్రభుత్వంలోని ప్రతి పేదవారు సొంత ఇంటిని నిర్మించుకోవడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ చుంచు శ్రీ నివాస్ రావు, రామకృష్ణా పురం గ్రామ పంచాయితీ సర్పంచ్ గాదె నాగలక్ష్మి ఉపసర్పంచి గాదె రామారావు, పంచాయతీ కార్యదర్శి నల్లగట్ల మురళీకృష్ణ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షుడు తూము అంజయ్య మండల పార్టీ అధ్యక్షుడు గోపి తదితరులు పాల్గొన్నారు.



## పార్థివ దేహానికి పులుమల వేసి నివాళ్లు అర్పించిన ములుగు నియోజకవర్గ దీ=హా పార్టీ ఇంచార్జి మాజీ జెడ్పీ చైర్మన్ శ్రీమతి బడే నాగజ్యోతి

**సికే న్యూస్ గంగారం (పతినిధి దుర్గం. మురళి నేత**
ములుగు నియోజకవర్గం గంగారం మండలం పునగొండ్ల గ్రామానికి చెందిన ఈసం రణధీర్ గారు ఈరోజు మరణించగా నర్సంపేట లో పోస్ట్ మార్టం జరగగా అక్కడికి వెళ్లి పూల మాల వేసి నివాళ్లు అర్పించిన ములుగు నియోజకవర్గ దీ=హా పార్టీ ఇంచార్జి బడే నాగజ్యోతి ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఈసం సమ్మయ్య మాజీ సర్పంచ్ ఈసం రామ్మూర్తి అజ్మీరా రమేష్ కాసర్ల సాంబయ్య దీ=హాం నాయకులు కొనుకటీ ప్రశాంత్ కొమరం సిద్దు అరిచేర్ల రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొన్న సర్పంచ్ తండ మంజుల నర్సింహా గౌడ్





**సి కె న్యూస్ ఆత్మకూరు యం రిపోర్టర్ షేక్ అజీజ్** :పల్లెర్ల గ్రామంలో లోడి లక్ష్మమ్మ ఇందిరమ్మ ఇల్లు నూతన గృహప్రవేశం కార్యక్రమం లో పాల్గొన్న సర్పంచ్ తండ మంజుల నర్సింహా గౌడ్ మాజీ జడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా రిబ్బన్ కట్ చేసి నూతన గృహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు మరింత చేరువ కావాలని ఆకాంక్షించారు..ఈ కార్యక్రమం లో అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పార్థివ దేహానికి పులుమల వేసి నివాళ్లు అర్పించిన ములుగు నియోజకవర్గ దీ=హా పార్టీ ఇంచార్జి మాజీ జెడ్పీ చైర్మన్ శ్రీమతి బడే నాగజ్యోతి





**సికే న్యూస్ గంగారం (పతినిధి దుర్గం. మురళి నేత**
ములుగు నియోజకవర్గం గంగారం మండలం పునగొండ్ల గ్రామానికి చెందిన ఈసం రణధీర్ గారు ఈరోజు మరణించగా నర్సంపేట లో పోస్ట్ మార్టం జరగగా అక్కడికి వెళ్లి పూల మాల వేసి నివాళ్లు అర్పించిన ములుగు నియోజకవర్గ దీ=హా పార్టీ ఇంచార్జి బడే నాగజ్యోతి ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఈసం సమ్మయ్య మాజీ సర్పంచ్ ఈసం రామ్మూర్తి అజ్మీరా రమేష్ కాసర్ల సాంబయ్య దీ=హాం నాయకులు కొనుకటీ ప్రశాంత్ కొమరం సిద్దు అరిచేర్ల రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## ఆత్మకూర్‌లో ఘనంగా ఇందిరమ్మ ఇళ్ల సామూహిక గృహప్రవేశం

**సి కె న్యూస్ ఆత్మకూరు యం రిపోర్టర్ షేక్ అజీజ్** :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "ఇందిరమ్మ ఇళ్లు"లి కార్యక్రమంలో భాగంగా జూన్ 1న రాష్ట్రవ్యాప్తంగా సామూహిక గృహప్రవేశ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. పేద ప్రజలకు సొంతింటి కలను సాకారం చేస్తూ ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోంది...
ఈ సందర్భంగా ఆత్మకూర్ మండల కేంద్రంలోని 1వ వార్డులో నిర్మించిన లబ్ధిదారుడు లిఎండీ సోనీ ఖలీల్లి నూతన ఇందిరమ్మ గృహంలో సామూహిక గృహప్రవేశ కార్యక్రమాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు,నాయకులు ప్రారంభించారు.
ఈ సందర్భంగా లబ్ధిదారుడు సోనీ ఖలీల్ మాట్లాడుతూ, తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి సొంతింటి కలను నెరవేర్చిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి లిశ్రీ అనుముల రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వ విప్ మరియు శాసనసభ్యులు లిలిశ్రీ బీర్ల ఐలయ్యలితో పాటు స్థానిక నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు...
అనంతరం నాయకులు మాట్లాడుతూ, పేదలకు గౌరవప్రదమైన జీవనం కల్పించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమాన్ని పారదర్శకంగా అమలు చేస్తోందన్నారు. ప్రతి అర్హులైన కుటుంబానికి సొంత ఇల్లు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు.
ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని పేర్కొంటూ, పేద ప్రజలకు సొంతింటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇల్లు అనేది ప్రతి కుటుంబానికి భద్రత, ఆత్మగౌరవానికి ప్రతీక అని, లబ్ధిదారులు కొత్త ఇంటిలో ఆనందంగా జీవనం ప్రారంభించడం సంతోషకరమని తెలిపారు. అలాగే మండల కేంద్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ



ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా నిరంతరం కృషి చేస్తామని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో ఎండీవో రాములు నాయక్, స్థానిక సర్పంచ్ బీసు ధనలక్ష్మి, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బీసు చందర్, బీజేపీ మండల అధ్యక్షులు గజరాజు కాశినాథ్, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, సెక్రటరీ అంబోజు శేఖర్, ఉప సర్పంచ్ మజ్జిగ నరేశ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు రంగ స్వప్న-స్వామి, తవిటి వనజ, పైళ్ల దామోదర్ రెడ్డి, వేముల గణేష్, వార్డు సభ్యులు బూడిద శేఖర్, రాగటి మత్స్యగిరి, లోడి శ్రీను, నాయకులు మజ్జిగ నర్సయ్య,ఎద్దు వెంకన్న, పోతగని మల్లేష్, ఎలిమినేటి స్వామి గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బండి వెంకటేశ్వర్లు పార్థివ దేహాన్ని సందర్శించిన తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** మధిర నియోజకవర్గం లోని చింతకాని మండలం పరిధిలో తిర్లాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ సర్పంచ్ బండి రమాదేవి మామగారు బండి వెంకటేశ్వర్లు తెల్లవారుజామున ఉదయం 6 గంటలకు కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ...హాస్పటల్ కుతరలించగా...చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఈ సమాచారం తెలియగానే తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు బండి వెంకటేశ్వర్లు పార్థివ దేహాన్ని సందర్శించి ఘన నివాళులు అర్పించారు, వారి పవిత్రాత్మకు శాంతి చేకూరాలని,ఆ భగవంతుడు వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నాను. ఈ విషాద సమయంలో మీకు, మీ కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో తిర్లాపురం బిఆర్ఎస్ పార్టీ గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు,తిర్లాపురం గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు. గ్రామ పెద్దలు,జిల్లా నాయకులు,మండల నాయకులు వివిధ పార్టీ నాయకులు సానుభూతిపరులు, గ్రామస్తులు, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడ మండల కాంగ్రెస్ అధ్యక్షులుగా లక్ష్మీరెడ్డి



**తల్లాడ / జూన్ /1 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్**
తల్లాడ: తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా గొడుగునూరి లక్ష్మీరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం తెలంగాణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నుంచి ఉత్తర్వులు అందాయి. మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన లక్ష్మీ రెడ్డి 20 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ లో పనిచేస్తున్నారు. ఆయన సేవలను గుర్తించి సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ లక్ష్మీ రెడ్డి ని మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమించేందుకు కృషి చేశారు. ఈ సందర్భంగా లక్ష్మీ రెడ్డి మాట్లాడుతూ మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమించినందుకు సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి, మట్టా దయానంద్ కు , టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రులు మల్లు బట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరావు, జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ లకు కృతజ్ఞతలు తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన మండలంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచిన పార్టీ అధిష్టానానికి అనుగుణంగా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

## రాఘవపురం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొన్న సర్పంచ్ యరుకల యతీశ్వర్ గౌడ్

**సి కె న్యూస్ ఆత్మకూరు యం రిపోర్టర్ షేక్ అజీజ్** : రాఘవాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం కార్యక్రమంలో గుండు ప్రమీల ఆనంద్ గార్ల ఇల్లు నూతన గృహప్రవేశం సందర్భంగా గ్రామ సర్పంచ్ యరుకల యతీశ్వర్ గౌడ్, ఉప సర్పంచ్ ఎండి మున్ని అమీరుద్దీన్, గ్రామ వార్డు మెంబర్లు మూషం శ్రీనివాస్, ు. మచ్చ గిరి, ని మహేష్, ఎ సతీష్ గ్రామ సెక్రెటరీ గుర్రం వినోద్ గార్లు పాల్గొనడం జరిగింది





## పారుపల్లి,ఉప్పలపాడు గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభోత్సవం



**సి కె న్యూస్ ఆత్మకూరు యం రిపోర్టర్ షేక్ అజీజ్** :ఆత్మకూరు (ఎం)
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండల పరిధిలోని పారుపల్లి, ఉప్పలపాడు గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు కార్యక్రమంలో భాగంగా జూన్ 1న రాష్ట్రవ్యాప్తంగా సామూహిక గృహప్రవేశ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి పేద ప్రజలకు సొంతింటి కలను సహకారం చేస్తూ ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించిందని ఈ సందర్భంగా పారుపల్లి,ఉప్పలపాడు గ్రామాలలో నిర్మించిన ఇంద్రమ్మ ఇల్లు లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పారుపల్లి సర్పంచ్ దయ్యాల మాధవి శ్రీనివాస్, ఉప్పలపాడు సర్పంచ్ చిన్నం బీరప్ప మరియు వార్డ్ మెంబర్లు, నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## భారత సైన్యానికి ఎంపికైన, సోమ్లాతండా వాసి,శ్రీను నాయక్



**జూన్ 01 (సీ కే న్యూస్) చేగుంట** :భారత దేశ సరిహద్దులను కాపాడడానికి సోమ్లా తండా వాసి, వివరాల ప్రకారం, చేగుంట మండలం పరిధి సోమ్లా తాండ గ్రామం నుండి గుగ్లోత్ లోక్య కుమారుడు శ్రీను నాయక్ భారత సైనిక దళానికి ఎంపికయ్యారు,ఈ సందర్భంగా గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది, శ్రీను కుటుంబంలో సంతోష వాతావరం నెలకొంది, సైనికి దళనికి ఎంప్పికైనందుకు గ్రామ సర్పంచ్ మాలోత్ ప్రవళిక రమేష్ పిలుపుమేరకు చేగుంట ఎస్ఐ చైతన్య కుమార్ రెడ్డి, ఇక్కడికి చేరుకొని, శ్రీను ని శాలువాతో సన్మానించారు,
ఎస్ఐ మాట్లాడుతూ దేశ సేవకోసం ఎందరో ఎదురు చుసిన ఆ అదృష్టం కొందరికి వారిస్తుందని వారు అన్నారు, ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ మాట్లాడుతూ మా గ్రామం నుండి దేశ సైనిక దళానికి ఎప్పికైనందుకు తాను ఎంత సంతోషిస్తున్నాని పేర్కొన్నారు ఇలాంటి గొప్ప స్థాయిలో తమా గ్రామం నుండి యువత ఉనందున మా గ్రామం నుండి శ్రీనుకు వారి కుటుంబానికి ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎస్ఐ చైతన్య కుమార్ రెడ్డి, సర్పంచ్ మాలోత్ ప్రవళిక రమేష్, ఉప సర్పంచ్ రవీందర్, వార్డ్ సభ్యులు గ్రామస్తులు రాజు తదితరులు పాల్గొన్నారు,

